# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

******************************************************************************



******************************************************************************

WITH CHRISTMAS AND HOLIDAY GREETINGS — TFAS

******************************************************************************

TFAS
Dr. R. K. JONNADA
77 Hillcrest Avenue
MORRISTOWN, NJ 07960

Bulk Rate
US Postage
PAID
Permit#55
Somerset, NJ

TO:

Address Correction Requested

DECEMBER 1985

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 2: డిసెంబరు 1985 _ సంచిక 12

**The Telugu Fine Arts Society, Inc.**
(A Not for Profit Corporation)
77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి

**Board of Trustees
1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718) 565-7543

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292

Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08854
(201) 463-0876

....

WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.

అట్టమీద: ఆంధ్రజ్యోతి కవర్ [illegible]

## తొలిపలుకు:

నవంబరు 16 న జరిగిన సర్వసభ్య సమావేశములో ఈ క్రింది వారు 1986-1988 BOARD OF TRUSTEES గా ఎన్నికయ్యారు.

1. DR. R.K. JONNADA
2. DR. K.V. RAO
3. MRS. NIRMALA AKKAPEDDI
4. MRS. GOWRI MANIKONDA
5. Mr. RAM A. MANCHI
6. MR. C.S. SASTRY
7. MRS. VIJAYALAXMI CHIMMIRI
8. MR. SANKARA RAO POLEPALLI
9. DR. RAJARAO BANDARU.

ఏకగ్రీవంగా ఎన్నికయిన వీరందరికీ తెలుగు కళా సమితి మా యందరి తరఫున అభినందిస్తూ స్వాగతం చెబుతున్నది. ముమ్ముందు జరుగబోవు కార్యక్రమములు మరింత ప్రసన్నంగా వుండగలవని ఆశిస్తున్నాము.

WISHING YOU SEASON'S GREETINGS.

RAMA KRISHNA JONNADA
C.K.R

## విషయ సూచిక:

1. తొలి పలుకు ........................ 2.
2. Application Form ........................ 3
3. తప్పెవరిది... బందరు దుర్గాప్రసాద్ ... కథ ...... 5,6,7
4. మందారం.. గేయం ..కాటిమెల శ్రీరామమూర్తి ..... 7
5. ప్రజాకవి కలం .. గేయం ... ఎవర్యాధౌడు ...... 7.
6. TELUGU JYOTI 20 QUESTIONS ........ 9.
7. ANANDA BHAIRAVI NITE ....RAJITA B .. 10.
8. ఆనంద భైరవి విభావరి సమీక్ష ... కె.ర. ..... 11
9. శిరమేధం.. స్కెచ్ .. సీయస్ మురళి ........ 12,13
10. శ్రీ సద్గురుపాదుకా స్తుతి ... రాధికా శాస్త్రి ...... 15
11. ఆరుపదుల ఆరవద్ది.... ఆచార్య తిరుమల ..... 16,17
12. అక్షరాగ్ని ఉం కాలోత్సవం ........... 17
13. గళ్ళనుడికట్టు - BABU S. BANGARU ...... 18
14. వంటా-వార్పూ... అలమేలు మంగ శాస్త్రి ....... 19
15. DEEPAVAL - DAMA VENKIAH ........ 20
16. ABOUT OUR RELIGION - PUNDIT KANUNALLA .... 21
17. శరద జ్యోతి ........................ 22
18. ఆకలి స్తుతి .... మురళి చందూరి ......... 22
19. మాయావినోదం... బి.వి. పట్టాభిరామ్ ...... 23
20. నా చేతులు - గేయం .. వంశీ రామరాజు .... 23
21. TAX INFORMATION ........................ 24
22. పండుగొబ్బంది.... పి. లక్ష్మి ........ 25
23. తెరవెనుక ... తెన్నేటి సుధ ........... 26
24. BRAINTEASERS - ANS. 4 - NEWS. SUBBARAO .. 27
25. ANSWERS TO 20 QUESTIONS .. KVRAO ... 28,29
26. PROBLEM OF THE MONTH ........... 29
27. SHORT STORY COMPETITION .. CONTRIBUTORS .. 29
28. ఉత్తరాలు ........................ 30
29. మార్పు... కథ ...పుల్లెల సత్యనారాయణ ..... 32
30. అమెరికా ఇల్లాలి వంటకాలు ... కిరణ్మయి... 32

ADVERTISERS: KAMLA..4; DAMA...6; ALI-8, FLUSHING CARPET-9; LAKSHMI PALACE 10; MATRIMONIAL...10; GUMMULURI SASTRY ....14; VENKATA S GORTI....15; CORAL JADE NOVELTY ...17; SHAMIANA....18; SBI...19, N.SETHIA...19; NEETA...22, RADHIKA...22; VEMPATY...23; SAKARIA... 25; URD...25; KOLLURI...27, RKVIDEO..30. PAUL RAJAN...30; AIR INDIA..31 - CENTURY 21. MURALI MANIKONDA ... 32.

### అభినందన:

WE CONGRATULATE MR. KESAV DAMA FOR HAVING OBTAINED A SCORE OF MORE THAN 1400 IN THE RECENT SAT TEST

--- TFAS

HELP OF DR. K.V.R. CHARY, DR. BHUSHAN, PRABHA & USHA & Dr RAO APPECIATED.

స్థలాభావం వల్ల ఈసారి దీపావళి కార్యక్రమ సమీక్ష ప్రచురించబడలేదు. January సంచికలో ప్రచురిస్తాము.

**YOUR CONTRIBUTIONS ARE WELCOME.**

BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine "TELUGU JYOTI" every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our mother land, description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU.

# The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ____________________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ____________________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ____________________________
NO./STREET/APT.NO.

____________________________
CITY/STATE/ZIP CODE

PHONE: ____________________________

OCCUPATION: ____________ ____________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE____________ SIGNATURE____________________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $15/YR.
( ) SINGLE $10/YR. ( ) STUDENT $5/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, C/O Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతి రక్షణకు, భావితరములలో వ్యాపింప చేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262

**Y.S. MURTHY**

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

- **OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

# కమలా ఎంటర్ప్రైజస్

(201) 246-8262

శ్రీ వై.ఎస్. మూర్తి

- రకరకములైన పచారీ సామానులు, దినుసులు,
- బంగారు గాజులు, నాణెములు, గొలుసులు
- నగలు, పగడములు, ముత్యములు, గార్నెట్స్, క్రిస్టల్స్ మొదలగునవి
- చీరలు
- వీడియో సినిమాలు ($1/DAY)
- క్రొత్త కాయగూరలు
- కరివేపాకు
- సరసమైన ధరలు
- నాణ్యమైన సరుకులు

"తగ్గింపు ధరలు ప్రతివారం"

"వారంలో ఏడు రోజులూ"

**SPECIAL WITH THIS FLYER**

A FREE 25 lb. bag of rice or 22 lb. bag of wheat flour for a purchase of $45 or higher in groceries.



తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు. 250/-లు బహుమతి పొందిన రచన

# తప్పెవరిది..



బందరు దుర్గాప్రసాద్

తకిట... తకిట... తధిం తకిట... ...! తకిట... తకిట... ... ... ....తధిం తకిట... ...!కర్కశంగా మ్రోగుతూంది డప్పుల శబ్దం.

సమయం సుమారు ఒంటి గంట, రెండవుతుంది. అందరి భోజనాలయి, తీరిగ్గా కూర్చునే సమయమది. అది గారడీ వాళ్ల బృందం. అక్కడ వాళ్ల విడిది.



గారడీ చూట్టానికి జనం చుట్టూ గుమిగూడి ఉన్నారు. డప్పు ఇంకా గట్టిగా మ్రోగుతూంది. బృందంలో ఆరేడుగురు ఉన్నారు. ఓ ముసలాడు, ముసల్ది, కొడుకు, కోడలు, ఇద్దరో ముగ్గురో పిల్లలు. ఆ రోజే వాళ్ళు ఆ ఊరికి బస మార్చారు.

వాళ్ల ఇవ్వ బోయే ప్రదర్శనకు ముందు స్వాగత వచనం- ఆ డప్పుల శబ్దం. ఒక్కొక్కరూ ఫీట్స్ చూపిస్తున్నారు. వాయిస్తున్న చిన్నపిల్లడి చేతిలోనించి డప్పు తీసుకుని ముసలాడు కొడుకుతో అన్నాడు...

"అరే, అయ్యా! బాబు లందరూ నీ ఇద్దెలు చూడడాని కొచ్చార్రా! దరమ పెబువులు. నీ ఇద్దెలు చూపించరా! ముందు ఆంజనేయ సా..వికి దణ్ణ మెట్టుకో!"అంటూ, రెండు వేళ్ల నోట్లో పెట్టి, గట్టిగా ఈల వేసి మళ్లీ డప్పు వాయించడానికి ఉపక్రమించాడు ముసలాడు.

కొడుకు రెండు చేతుల్తో ఒక నిచ్చెన పట్టుకున్నాడు. డప్పు వాయించిన పిల్లవాడు, నిచ్చెన చివరి వరకూ ఎక్కి, అక్కడ బోర్లా పడుకున్న తరువాత నిచ్చెనను మీదకు ఎత్తుతూ, తలను పైకెత్తి, నిచ్చెన ఒక కాలు గడ్డంపై ఆనించి, బాలెన్సుగా రెండు చేతులు వది లేశాడు.

తన గడ్డం మీద నిచ్చెన. నిచ్చెన చివర్లో పిల్లడు. ఏ ఆధారమూ లేదు. జనం కుతూహలంతో చూస్తున్నారు. మళ్లీ చేతుల్తో నిచ్చెనను పక్కకు తోసేస్తూ చేతులు రెండూ ముందుకు చాచాడు.నిచ్చెన క్రింద పడిపోయింది. అంత ఎత్తు నుంచి పిల్లడు ఆ రెండు చేతుల్లో పడ్డాడు. జనం ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు.

తరువాత లావుగా ఉన్న ఒక పొడవైన వెదురు కర్రను నిలువుగా పాతారు. పదిహేను, పదహారేళ్లున్న ఆడపిల్ల- లంగా, ఓణీ వేసుకుని ఉంది. పైట చెంగు జారి పోకుండా, బలంగా బొడ్లోకి దోపుకుని, గబగబా సుమారు ముప్పై, నలభై అడుగులున్న ఆ కర్ర ఎక్కిపోయింది. దాన్ని "ఈటిగడ కర్ర" అంటారు. చివరి వరకూ పోయి, కర్ర కొసలో బొడ్డు తిన్నగా ఉన్న భాగాన్నుంచి, రెండు కాళ్లూ, చేతులూ, చాపేసి, నాలుగైదు నిముషాలు గిర్రున చక్రంలా తిరిగింది. ఆ మీదకు చూసే సరికి

CONTD ON P.6.

## నాగురించి



స్వస్థలం - శ్రీకాకుళం జిల్లాలోని 'కవిటి'. 1964 - సెప్టెంబర్ 1 వ తేదీ జన్మదినం. మా నాన్న గారు శ్రీ బందరు మోహనాంగరావు గారు. చదువు - ప్రస్తుతం బి.ఏ. ప్రైవేట్‌గా చేస్తూ 'శ్రీరామకృష్ణ విద్యా విహార్' ఇంగ్లీష్ మీడియం స్కూలును నడిపిస్తున్నాను.

తొలిసారిగ నాలుగు మాసాల క్రిందట 'భారతి' మాసపత్రిక వారు 'స్వాగతము' కవిత (పద్యాలు) స్వీకరించారు. రావి శాస్త్రిగారి పాత్ర చిత్రణ, జంధ్యాల పాపయ్య శాస్త్రి గారి కవితా స్రవంతులు నాకు అభిమానములు.

మొదటి సారికే బహుమతి అందుకున్నదీ, మొట్ట మొదటి సారికే 'అమెరికా' కూడ వెళ్తున్నదీ - ఈ కథే.

—బందరు దుర్గాప్రసాద్, కవిటి

నాకు కళ్లు తిరిగాయి. చూడలేక తల దించుకున్నాను. ఆ తరువాత ఆ పిల్ల దిగిపోయింది.

ముసలాడు ఒక పెద్దరాయి పట్టుకుని కొడుకు దగ్గరకు వచ్చాడు. "అరేయ్! ఇప్పుడు నువ్వు ఇక్కడ పడుకోవాల. నేను ఈ రాయి నీ మీద ఎత్తుతాను- గుండెతో కాయాల... ... ... ఏ...ం...?" అంటూ గట్టిగా ఈల వేశాడు. సరేనని కొడుకు వెల్లకిల పడుకున్నాడు.

ఎత్తునుంచి దభేల్న వాడి గుండె మీద అంత పెద్ద రాయి వేశాడు. వాడేమవుతాడో నని భయంతో నాకు గుండె ఝల్లుమంది. కించిత్తయినా వాడు చలించలేదు కదా. తిరిగి ఆ రాయి తీసుకుని గట్టిగా మోచేత్తో రెండు మూడు సార్లు మోదాడు. అంతే..! అది రెండు ముక్కలై పోయింది.

ఇంతలో ఒక సన్నని ఇనుపరింగు తీసుకొచ్చాడు ముసలాడు. కొడుకునీ, మనవణ్ణీ దగ్గఱకు పిల్చి, రింగు చూపిస్తూ అన్నాడు. "చూశారా, ఈ రింగు, దీంట్లో ఒక్కడే దూరగలడు. మీరిద్దరూ దీంట్లో దూరి బైటికి రావాల్లా!"-అంటూ వాళ్ల మెడలో వేశాడు.

పాపం ఓ పది నిముషాల సేపు ఆ రింగులో తండ్రీ కొడుకు లిద్దరూ, క్రిందా మీదౌతూ, తన్నుకుంటూ, నానా యాతన అనుభవించారు. బయట కొచ్చేసరికి వాళ్ల శరీరాలు తట్లుదేరిపోయి, ఎర్రగా కంది ఉన్నాయి. వాళ్ల దయనీయ పరిస్థితి చూసి, ఎంతో జాలి వేసింది. "పు రా కృ తం కే న వి లం ఘ్య తే"? అనుకున్నాను. వారి తలరాతను మార్పించే శక్తి నాకుందా...?

ఆ తరువాత కోడలు వచ్చి, మరో ఫీట్ చేసింది. తీగ మీద నడవటం. రెండు వైపులా రెండు కర్రలు పాతి, రెంటికీ కలిపి ఓ ముదురైన తీగతో కట్టారు. తీగకు ఒక వైపు ఎక్కి, నడుచుకుంటూ రెండో వైపు చేరుకోవాలి! ఆమె తీగ మీదకు చేరి నిలుచుంది. జాగ్రత్తగా ఒక్కొక్క అడుగూ వేసుకుంటూ నడుస్తోంది. బాలెన్సు తప్పి ఏ మాత్రం కాలు పట్టు జారినా, క్రింద పడవలసిందే! అలాగే చూస్తున్నాను.

ఇంతలో చిన్న పిల్ల నా దగ్గఱకు వచ్చి, వచ్చీ రాని ముద్దుమాటలతో, ఏసగా "బాబూ, బాబూ,మా అమ్మ తీగమీద నడుత్తోంది. ఒక్కపైచా ఇయ్యి బాబూ!" అంది. ఆ పిల్లనే చూస్తూ

— CONTD. P. 7.


# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

తప్పెవరిది..?

అలాగే ఉండి పోయాను. హృదయంలో బయటకు కనిపించని కన్నీళ్లు ఉప్పొంగాయి. మస్తిష్కంలో ఏవేవో ఆలోచనలు—

'భగవాన్! నీ లీల లెంత చిత్రంగా ఉంటాయి స్వామీ! ఒక్కొక్కరినీ ఒక్కొక్క రకంగా సృష్టిస్తావ్. ఆ కుటుంబం రోజంతా చెమటోడ్చి శ్రమపడినా వాళ్లకు పొట్టగడవటం కూడ కష్టమే. నేను దర్జాగా ఆఫీసుకెళ్లి, కాలు మీద కాలేసు క్కూర్చుంటే నెలకు వెయ్యి రూపాయలు. ఎంత భేదం? ఎంత వ్యత్యాసం? ఎందుకు స్వామీ నీకింత పక్షపాతం? ఏమో... ... నా సామాన్య పరిజ్ఞానంతో నిన్నెలా అర్థం చేసుకోగలను ?'

మళ్లీ ఆ పిల్ల పిలుపు.

"బాబూ, బాబో! ఒక్క పైసా ఇయ్యి బాబూ''. ఆ పిలుపుతో ఊహాలోకం నుంచి తేరుకుని బాహ్యప్రపంచానికి వచ్చాను.

ఎదురుగా పిల్ల- చెయ్యి చాపి దీనంగా చూస్తుంది. కనికరంగా కనిపిస్తోంది. జేబులో చెయ్యి పెట్టాను. ఉన్న ఒక్క రూపాయి బిళ్ల తీసి- వేశాను.

మాయ, మర్మం, ఈర్ష్య, అసూయ, ద్వేషం, పగ, తెలియని వయస్సది. ఆ వయస్సులో మనస్సు నిర్మలంగా, నిష్కల్మషంగా ఉంటుంది. రూపాయి బిళ్ల తీసుకుని నవ్వుకుంటూ వెళ్లి పోయింది.

ఆఖరుగా ముసలాడు చివరి ఫీట్ చేశాడు. ముసలాడు-కత్తులు విసిరి కాయడంలో మంచి ఎక్స్‌పర్ట్.

శరీరం నిండా లొత్తలతో జీర్ణావస్థలో నున్న ఒక సిల్వర్ పాత్ర తీసుకొని, మూగి ఉన్న జనం చుట్టూ ప్రదక్షిణం చేస్తుంది-ముసలిది. ''కత్తులాట శాన కట్టం బాబూ! బాబూ, దరమం సెయ్యండి బాబూ, దణ్ణాలు బాబూ!'' అంటోంది. తలా ఒక్కొక్కరూ తోచినంతగా వేస్తున్నారు. అయిదులూ, పదులూ, పావలాలూ- చిల్లర కూడ ఆ పళ్లెంలో రకరకాలుగా ఫీట్స్ చేస్తున్నట్లుంది.

ముసలాడు పిడిబాకుల్లాంటివి మూడు తీసుకున్నాడు. మూడింటినీ ఒకేసారి పైకి విసిరి, అవి క్రింద పడే లోగా, నేల మీద పడుకుని, కాళ్లూ చేతులూ దూరంగా చాపాడు.

ఒక బాకు వచ్చి, సరిగ్గా రెండు కాళ్లకు మధ్యలో పడింది. ఇంకొకటి-కుడివైపు చేతికీ, గుండెకూ మధ్యలో పడింది. మూడోది కూడ వస్తుంది. తిన్నగా వచ్చి, ఎడమ వైపు చేతికి, గుండెకూ మధ్యలో పడింది.

క్షణ కాలం భయంతో నిశ్చేష్టులైన జనం కోలాహలంగా, ఉత్సాహంతో కేకలు వేస్తూ చప్పట్లు కొడుతున్నారు.

అరగంట నుంచీ ఈ గారడీ అంతా చూస్తూ, ఎదురుగా ఉన్న పెద్ద మేడ, పై అంతస్తులో, ఈజీ ఛైర్‌లో కూర్చుని ఉన్నారు- నాయుడుగారు. పాలేరును పంపించారు. రెండు రూపాయల నోటు పట్టుకొచ్చాడు పాలేరు- వాళ్ల మధ్యకి.

''అరేయ్, ముసిల్నా కొడకా! ఈ రోజు నీ పంట పండిందిరా! ఇందా, ఈ రెండ్రూపాయలూ తీసుకొని, మళ్లీ కత్తులాట ఆడమన్నార్రా, బాబుగారు''! అని వెళ్లి పోయాడు.

మళ్లీ మూడు కత్తులూ అందుకున్నాడు- ముసలాడు. పైకి విసిరి, నేల మీద పడు కున్నాడు. ఒకటి వచ్చి, రెండు కాళ్ల మధ్యలో ఇసుకలో నాటుకుంది. రెండోది వచ్చి, కుడివైపు చేతికీ, గుండెకూ మధ్య ఖాళీలో పడింది. ''సెబాష్!'' అంటూ నాయుడు గారు మేడ పైనుంచి చప్పట్లు కొట్టారు. అందరూ, అటువైపు తల త్రిప్పారు.

మూడోది కూడ వస్తుంది. తిన్నగా వస్తుంది ఎవరో గురిచూసి బాణం వదిలినట్టు. ఎడమవైపు పడలేదు. కుడివైపుకు రాలేదు. గురి తప్పింది. వేగం పెంచుకుంది. కసిగా దూసుకొచ్చేస్తూంది. వచ్చేస్తుంది. వచ్చేసింది. అంతే...! వచ్చి, సరిగ్గా ఆ ముసలాడి... ... ... కడుపులో ... ... ... బలంగా... ... ... ...! అంతే...! అయిపోయింది.

నల్లటి మబ్బు తునక ఒకటి సూర్యుడికి అడ్డుగా వచ్చి నీడ కాసింది. క్షణం సేపు గాలి స్తంభించింది.

జనం నాయుడు వైపు చూస్తున్నారు.

''అమ్మా... ...!'' ఒక్కటే ముసలాడి కేక.

ప్రేక్షకుల దృష్టి ఒక్కసారి ముసలాడి వైపు మరలింది. క్షణంసేపు అందరికళ్ళూ అప్రయత్నంగా మూత పడ్డాయి. అర నిముషంలో అంతా జరిగి పోయింది.

నెత్తురు ధారలయ్యింది. అయిదు నిముషాలు ముసలాడు- అందులో నరక యాతన పొందాడు. తరువాత వాడి అంత్య శ్వాస-అనంత వాయువుల్లో కలసి పోయింది.

ముసలాడి చివరి ఫీట్ పూర్తయింది. భార్య, కొడుకు, మనుమలు అంతా శవం మీద పడి, గొల్లుమన్నారు.

సన్నివేశం భీభత్సంగా ఉంది. చూస్తున్న నేను అలాగే అచేతనంగా నిల్చుండి పోయాను- బొమ్మలా!

'ఏమిటిది? ఎందుకిలా జరిగింది? తప్పెవరిది? కత్తిదా? పాలేరుదా...? నాయుడు గారిదా? ముసలాడిదా? ఎవరిదీ కాదా? ఎవరిదీ కాక పోతే ముసలాడు ఎలా చంపబడ్డాడు?

'కత్తిదా... ...? అది నిర్జీవం. పాపం దానికేం తెలుసు. వీడు నా యజమాని- ఇతణ్ణి చంపవచ్చు, ఇతణ్ణి చంపరాదన్న విషయం.

వినోదంగా చూస్తూ మళ్లీ కత్తులాట ఆడుమని, రెండు రూపాయలు దానం చేసిన ఆ పెద్ద మనిషిదా? పాపం-వాడి గురి తప్పుతుందని, ఆ కత్తి వాడి ప్రాణం తీస్తూందని, ఆ నాయుడు గారికేం తెలుసు. మరి... ...?

'తప్పు పాలేరుదా? తన యజమాని చెప్పిన కార్యం నిర్వర్తించాడు. అతనిచ్చిన డబ్బుల్ని తీసుకొచ్చి ముసలాడి కిచ్చాడు-కార్య నిర్వాహకుడు. ముసలాడి మీద తనకేం క్రోధం, ద్వేషం లేదు. వాడు మరణిస్తే తన కొరిగేదేం లేదు. వాడు మరణించాలని తను కోరుకోనూ లేదు.

'అయితే... .... ...??

రెండు రూపాయలు దొరికాయన్న సంతోషంలో, ఆనందంగా, మళ్లీ తన విద్యా కౌశలాన్ని చూపించాలనుకున్న ముసలాడిదా తప్పు... ... ... తన ప్రావీణ్యతను, నైపుణ్యాన్ని మళ్లీ నలుగురిలో ప్రదర్శించాలనుకున్నాడు. కానీ వాడు ఏ దురాశా పడలేదే... ...?

అయితే మరెవరిది తప్పు, వీరిలో!'

పాఠకులారా! వీరిలో తప్పెవరిదో బాగా ఆలోచించి, మీరే నిర్ణయించండి.

## మందారం

నేను చూశాను
అందాన్ని ఆవిష్కరించిన
ఓ మందారాన్ని!
ప్రకృతి ప్రసాదించిన
ఆనందాన్ని!
లలితలలితంగా
బహు సున్నితంగా రేకలు.
మధ్య పసుపు రాళ్ళతో పొదిగి
కెంపులు అద్దినట్లుగా చిన్నారి రేణువులు.
లేత కనకాంబరం
బహు లేత ఎరుపు
కలబోసి ముఖమల్ తో
రూపు దిద్దుకొన్న మందారమది!
విడిగి విప్పారిన ఆ పుష్పంపై
మెల మెల్లగ వచ్చివాలిన
ఓ సీతాకోక చిలుక
ఎమరాల్డ్ గ్రీన్ రెక్కలతో
రోజారంగు సీతాకోక చిలుక
పూలభాషలు తెలిసిన చిలుక అది!
మందారంతో గారాలు పోయిన
మొలక అది!
తన గుండెలపై అదిచేసిన
నృత్యానికి పరవశించి
పులకరించింది మందారం!
అది పరమాత్మ పాద పద్మాలకే
అంకితమవుతుందో!
రమణీ లలామ వేణీభరాన్నే
అలంకరిస్తుందో!

కొడిమెల శ్రీరామమూర్తి

## ప్రజాకవి కలం

శ్రీశ్రీ చేపట్టిన ప్రజాకవి
మరో ప్రపంచానికి
నిష్క్రమించినా
ఎన్నో విప్లవాల్ని
కవితలుగ మలిచిన
ఆ కలం
ఇంకా సెగలూ, పొగలూ
కక్కుతూనే వుంది

—ఎమ్మార్ధాడు

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and answers soley with the intention of improving readers' knowledge. Readers are requested to contribute to this forum. - Ed.

1. Can you guess who discovered Aspirin ?
2. Very often we find young leaves have a different color. Why ?
3. Do you know at what rate the world population is increasing ? Guess !!!
4. Which section of world population remove their shoes before entering into a room (not only before entering a temple) ?
5. Who discovered Halley's comet ?
6. What is a comet's "tail" made up of ?
7. Beans are flatulance ("gas") producing in many people, although the exact reason is not known. Which one of them is the worst ?
8. Who invented the rocking chair ?
9. Amongst the planets, which one has the most satelites ?
10. Which type of python is the largest of all living snakes ?
11. "Uniform Anatomical Gift" Act (organ donation) - When was this acted upon?
12. Who is popularly known as "Little Corporal" ?
13. Which countries are the leaders in pistachio production ?
14. What is "Lahar" ?
15. In terms of death and misery, which is the worst volcanic eruption so far?
16. We know most Indian Governmental Agencies and departments are corrupt. According to a recent study, which is the least corrupt ?
17. When and who brought tea into existance ?
18. Which section of world population is the prolific tea drinkers ?
19. What is an Abyss ?
20. How did the bird 'turkey' get its name ?

For answers see page no.28,29

WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

## ANANDA BHAIRAVI NITE

When S.P. Balasubrahmanyam, S.P. Sailaja, and Kavitha, the young dancer), Jandhyala (Director), Sandilya and Seetha Padmaraju (Producers) with live orchestra of 10 musicians are all assembled together on the stage, you know it is Ananda Bhairavi Nite. It was an exciting evening on Sunday, Nov. 24,'85. We heard familiar voices and saw a fantastic Kuchipudi performance.

Before the actual performance began, we enjoyed a fun-filled half hour of magic by Prof. Pattabhiram, a well-known magician all over India. He astounded us with surprising tricks and even some audience participation like observing the water just drunk, coming out of the young volunteer's ear! The live music added to the suspense.

Prof. Pattabhiram was just an introduction to the real magic. Afterwards, Kavitha danced about Lord Krishna in the Kuchipudi style. She also portrayed a snake and showed incredible flexibility. Kavitha's other exhibitions were very realistic as shown by the facial expression and pantomime. Her strength in holding complicated positions was amazing for her young age of twelve. Kavitha's dedication shows a highly promising future.

As the intermission finished, the powerful voice of S.P. Balasubrahmanyam resounded through the auditorium and the sweet harmonious voice of S.P. Sailaja rang in a lively way. They sang melodies we all know from Telugu, Hindi, Tamil and Kannada movies. The accompanists on such instruments as tabla, guitar, drums and flute, played with the same great quality as the instrumentalists in the movies.

ONe characteristic which kept my interest was the announcements in Telugu as well as in English. It kept my attention and the attention of other children present in the audience. It helped me enjoy the program much better.

Just seeing some of my favourite stars itself satisfied me. I know Ananda Bhairavi Nite will be a memorable event.

... Review by Ms. Rajita Bhavaraju (Age 13)
Parsippany, New Jersey.

(TFAS AND TELUGU JYOTHI ENCOURAGE SUCH ARTICLES AND ANY OTHER WRITINGS FROM YOUNSTERS. YOUR PARTICIPATION IS VERY MUCH APPRECIATED.)


**LAKSHMI PALACE**
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

*Christmas Sale*

క్రిస్మస్ తగ్గింపు ధరలు

చైనా సిల్కు చీరలు ........ $7.99
ముత్యాల దండలు ........ $9.95
ఫగడాల దండలు (మంచి రంగువి) ...... $12.00
CRYSTALS ... (One Gross) ...... $3.90
సరిక్రొత్త తెలుగు సినిమాలు (FOR ONE DAY) ... $0.99

కరివేపాకు, ఇతర తాజాకూరలు, పచారీ సామానులు, దినుసులు, సరసమైన ధరలకు 'సేల్ (SALE)' లో వున్నవి. సేల్ ఆఖరు తేదీ : డిసెంబరు 29, '85

*Last Date of Sale* : DEC. 29, '85

పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలతో

నమస్తే

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M.

(201) 227-3564


###############################################

MATRIMONIAL - MALE & FEMALE

Brother invites correspondence from suitable BRIDEGROOM for his 33 year old SISTER, a Telugu Brahmin girl, M.Sc., M.Phil., in Bio-Chemistry, working as a scientist in Central Tobacco Research Institue AND... a suitable BRIDE for his 30 year old BROTHER, a Telugu Brahmin boy, an Immigrant and working as an Assistant Professor at the University of Toledo, Ohio. PLEASE CONTACT THEIR BROTHER at (414) 639-9235. Enquiries kept confidential

వధువు - వరుడు కావలెను:

33 సంవత్సరముల, తెలుగు బ్రాహ్మణ యువతికి (M.Sc., M.Phil. in Biochemistry, పొగాకు పరిశోధక కేంద్రములో శాస్త్రజ్ఞురాలిగా పనిచేస్తున్నది.) వరుడు; 30 సం॥ తెలుగు బ్రాహ్మణ యువకునికి (Asst Prof. in University of Toledo, Ohio; Immigrant) వధువు కావలెను. వివరములతో వారి సోదరుని (414) 639-9235 సంప్రదించండి. వివరములు రహస్యముగా ఉంచబడుతవి.

###############################################

**PLEASE PATRONIZE OUR ADVERTISERS.**

# ఆనందభైరవి విభావరి - ఒక సమీక్ష

గత రెండు నెలలుగా న్యూజెర్సీలో ఒకటే హడావిడి. కుల, మతములలో ప్రమేయము లేకుండా, అంతరించిపోతున్న కూచిపూడి నాట్యకళను పునరుద్ధరించుటకు, వ్యాపింపజేయుటకు కంకణం కట్టుకుని, సాంఘిక శక్తులకు తట్టుకుని, తన వారిని కూడా దూరం చేసుకుని, అకుంఠిత దీక్షతో లక్ష్యము సాధించి, కడకు ఆ కర్తవ్య నిర్వర్తనకై అసువుల నర్పించిన నారాయణ శర్మ జీవితాన్ని అత్యున్నతంగా చిత్రించిన 'ఆనందభైరవి' చిత్ర నిర్మాతలు, నిర్వాహకులు, నటకులు, గాయకుల బృందం నవంబరు 24న, న్యూబ్రున్స్‌విక్ హైస్కూలులో ప్రదర్శన ఇవ్వబోతున్నారని విని, తెలుగు, తమిళ, కన్నడులు, తదితరులు ఎంతో ఉత్సాహంగా 450 మందికి పై చిలుకు కార్యక్రమమునకు విచ్చేశారు. సాయంత్రం 6 గంటలకు 'జాదురత్న' ప్రొఫెసర్ బి.వి. పట్టాభిరామ్, ఆయన సహాయకుడు శ్రీ నాగేందర్ గౌడ్‌ల మాయాజాల ప్రదర్శన, సభ అధ్యక్షులు డా. రామకృష్ణ జొన్నాద స్వాగత వచనాలానంతరము, చిత్ర నిర్మాతలలో నొకరైన శ్రీ బి.ఎ.వి. శాండిల్య, తెలుగు జ్యోతి సంపాదకులు డా. కిడాంబి రఘునాథ్ గారల పరిచయ వాక్యాల తరువాత ప్రారంభమైంది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో పట్టాభిరామ్ గారి ప్రదర్శన మంచి రక్తి కట్టింది. సమయం 25 నిముషాలే వున్నందున క్లిష్టమైన ట్రిక్స్ ప్రదర్శించలేకపోయానని ఆయన అన్నారు. అనంతరం 'ఆనందభైరవి'లో చిన్న భైరవిగా నటించిన చిరంజీవి కవిత తరంగ నృత్యంతో ప్రేక్షకుల నాకట్టుకుంది. కానీ, టేపు సంగీతం క్వాలిటీ బాగులేనందువల్ల అనుకున్నంతగా నృత్యం రక్తి కట్టలేదు. అయినా నృత్య ప్రదర్శన అయిన వెనుక ప్రేక్షకులందరూ నిలుచుని కరతాళ ధ్వనులతో తమ ఆనందాన్ని వ్యక్తపరచారు. 20 నిముషముల విరామానంతరము ప్రఖ్యాత గాయనీ గాయకులు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, కుమారి ఎస్.పి. శైలజల సంగీత కార్యక్రమము 1½ గంటసేపు జరిగింది. "పిలచిన మురళికి, వలచిన మువ్వకి ఎదలో ఒకటే రాగం, అది ఆనందభైరవి రాగం" అన్న పాటతో ప్రారంభమయి తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ చిత్రములలోని పాటలు సుమారు 17 పాడారు. మధ్యలో పాడిన "చూడు పిన్నమ్మా, పాడు పిల్లోడు" అన్న హాస్యగీతాన్ని శ్రీ బాలసుబ్రహ్మణ్యం పాడగా ప్రేక్షకులందరూ పాల్గొని కడుపుబ్బ నవ్వించారు. పతాకస్థాయిలో పాడిన "దొరకునా ఇటువంటి సేవ" పాటతో కార్యక్రమం ముగిసింది. మధ్యలో యువదర్శకులు, సంభాషణల రచయిత అయిన శ్రీ జంధ్యాలగారిని పరిచయం చేయగా ఆయన తను ఆనందభైరవి చిత్రమునకు చక్కని హావభావములను ప్రదర్శించిన చి॥ కవితను ఎన్నిక చేశానని, కవిత తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహముతో ప్రోత్సహించారని, కానీ చిత్రము విడుదలకు పూర్వమే చి. కవిత తండ్రిగారు పరమపదించారని, ఆ విషయం తమకెంతో విషాదము కలిగించిందని అన్నారు. న్యూయార్క్‌లోని VISION OF ASIA ప్రొడ్యూసరయిన శ్రీమతి సత్య విశ్వనాథ్ గారు, నిర్మాతలు శ్రీ శాండిల్య, శ్రీమతి పద్మరాజులకు, మెజీషియన్స్ పట్టాభిరామ్, నాగేందర్ గౌడ్‌లకు, గాయనీగాయకులు శైలజ, బాలసుబ్రహ్మణ్యంలకు, మేనేజరులయిన శ్రీ ఎస్. శాండిల్య, డా. రామకృష్ణ, కే.వి. శేషగిరిరావులకు, చి. కవితకు, సహవాయిద్యకారులయిన శ్రీయుతులు M. సురేష్ చంద్ర, శ్రీనివాసమూర్తి, సూర్యనారాయణ, రాజా, శివమణి, జోసెఫ్, ప్రసాద్, వాసుదేవరావు, కుమార్‌లకు తెలుగు కళా సమితి తరఫున ట్రోఫీలనందజేశారు. తెలుగు కళాసమితి చి. కవితకు $200 డాలర్ల బహుమతి నీయగా డా. యార్లగడ్డ, శ్రీ మంగిపూడి వీరభద్రరావుగారు ఇతరులు కూడా బహుమతులనందజేశారు. కార్యక్రమం 9.30 లకు ముగిసింది. మొట్టమొదటిసారిగా ఇంతటి భారీ కార్యక్రమము న్యూజెర్సీలో జయప్రదంగా జరిగిందనే చెప్పాలి. అయితే ప్రేక్షకులు తమతమ అభిప్రాయములను నిక్కచ్చిగా వెలిబుచ్చారు. మున్ముందు జరుగబోయే కార్యక్రమములకు సహాయంగా వుంటుందనే ఉద్దేశ్యంతో ఇందులో మచ్చుకు కొన్ని అభిప్రాయాలు, సలహాలు.

1. కార్యక్రమం 5-30 కు మొదలుపెట్టి వుంటే బాగుండేది. కానీ Main artiste 5.20 కి రావడం వల్ల, మైకులు Test చేయడంలో కొంచెం ఆలస్యమైంది.
2. ఇంతటి పెద్ద ట్రూపు తెచ్చిన cassette tape బాగులేకపోవడం అన్యాయం. అదీగాక ఆనందభైరవి లోని నృత్యములు చేసుంటే బాగుండేది.
3. ఆనందభైరవి విభావరి అని పేరొగానే, ముందు ప్రకటించిన కళాకారులు కాంచన, గిరీష్ కర్నాడ్ రాకపోవడం, ఒక్క పాట తప్ప మరేదీ ఆనందభైరవికి సంబంధించినది లేకపోవడం చాలా Disappointment.
4. పాటల సెలెక్షను ఏమీ బాగాలేదు. ఇక్కడున్న జనాభాకు 10 సంవత్సరముల క్రిందటి పాటలే నచ్చుతాయి. పెళ్ళికూతురు, కారు కూతల పాటలు నచ్చవు. కొంచెం classical గా వుండేవి వుండివుంటే బాగుండేది... సామాన్యంగా Troupe 25-30 పాటలకన్నా ఎక్కువ prepare అయిరారు.
5. ప్రేక్షకుల Requests ఒక పద్యం తప్ప ఏదీ పాడలేదు. Live programs లో Requests మన్నన చేయడం ఆచారం.
6. కొన్ని పాటలలో వాయిద్యాలకు, గొంతుకకు శృతి కలవలేదు. కొంచెం adjust చేసుకుని వుంటే రక్తి కట్టి వుండేది.
7. మరీ తక్కువ పాటలు పాడారు..... 4 భాషలలో పాడడమువల్ల తక్కువనిపించియుంటుంది. అదీగాక ఆదివారము కాబట్టి ఎక్కువ సమయము Allott చేయలేదు.
8. Microphone system అంత బాగుంది... ఇందుకు శ్రీ రామకృష్ణ చలికొండ, శ్రీ శనగవరపు శ్రీనివాస్‌ను, శ్రీ పోతేపల్లి శంకర్రావు గారలను అభినందించాలి.
9. Magic show చిన్న పిల్లలకు నచ్చేవిధంగా వుందిగానీ, నిర్ణయించుకున్న Tricks అన్నీ amateurish గా వున్నాయి.
10. ఎన్నోరోజుల తరువాత Live Music program విన్నందువల్ల మొత్తానికి బాగానే వుంది.

పై కార్యక్రమమునకు ఎంతోమంది, ఎన్నో విధాలుగా సహాయం చేశారు. వారందరికీ తెలుగు కళా సమితి ధన్యవాదములు తెలుపుతున్నది.

కె.ర.

# శిశుమేధం ... రచన: సీయస్సీ మురళి

MINEOLA, NEW YORK

ఆ వార్త భారతదేశమంతా పాకిపోయింది.

అంపదేశం ముఖ్యమంత్రి వారు యాగం తలపెట్టారట. మంత్రివారి యోగంలో మహాదేశాధిపత్యం వుందని వీర బ్రహ్మంగారనేవారు 14వ శతాబ్దంలో ఒక జ్యోతిష్యగ్రంథంలో వ్రాశారని, వారి ఆస్థాన జ్యోతిష్కులు నిఖార్సుగా తేల్చారు. కానీ ఒకమాటే పేచీ వచ్చింది.

ముఖ్యమంత్రివారు మూడునెలలపాటు దిగంబరంగా వుండి ఒక మిట్టమధ్యాహ్నవేళ ప్రజలమధ్య నిలబడి, అధికారికే దేవికి ఒక పసికందును బలి ఇవ్వాలని బ్రహ్మంగారు వ్రాశారని జ్యోతిష్కుడు పట్టుపట్టాడు.

అంపదేశానికిదో అపురూపమైన అవకాశం. అంతవరకు ఎవ్వరూ అంపదేశం నుంచి భారతదేశానికి మహామంత్రి కాలేదు. దిగంబరం కానీండి, శిశుహత్య కానీండి - ఏమవసరమవుతే అది చేసి ముఖ్యమంత్రివారు మహామంత్రి అయితీరాలని హితులు, శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు నిర్ణయించారు. మూడు విఘడియలపాటు జరిగిన అఖండ సభలలో పార్టీసభ్యులు ఔచిత్యానౌచిత్యాలు క్షుణ్ణంగా చర్చించి శిశుమేధం చేయవలసిందని నాయకులవారిని ప్రార్థించారు. విదేశాల్లో వున్న అస్మదీయులు ముఖ్యమంత్రులవారికి శుభాకాంక్షలు పంపించారు.

పదవిలో వున్న ముఖ్యమంత్రిగారు దిగంబరంగా ఉండి అధికారబాధ్యతలు నిర్వర్తించడానికి రాజ్యాంగంలో ఏమన్నా అభ్యంతరాలు వున్నాయా అనే విషయం మీద దుమారం రేగింది. రాజ్యాంగనిర్మాతలు ఆవిషయం చర్చించిన జాడ కూడా కానరాలేదు. కేంద్రంలో మహామంత్రివారు ఈ సంగతి క్యాబినెట్ లో చర్చించినప్పుడు కూడా అదే ఉద్దేశ్యం ప్రకటించబడింది. ముఖ్యమంత్రివారు కానీ, ఇతర సచివులు కానీ, సచివాలయసభ్యులు కానీ, ఆమాటకొస్తే భారతదేశంలో ప్రజలెవ్వరు కాని వంటిమీద బట్టకట్టుకోవాలనే నియమం లేదని తేలింది. తత్కారణంగా, ఈ విషయంలో అంప ప్రజలను కేంద్రం అనవసరంగా రెచ్చకొట్టకూడదనే నిర్ణయం జరిగింది.

దేశంలో పత్రికలు తలా ఒకవిధంగా వ్రాసినా, రేడియో వారు, దూరదర్శిని వారు మాత్రం శిశుమేధం సంగతి ప్రస్తావించనేలేదు. ఎందుకో, ఏమిటో విస్తరించకుండానే, అంపదేశం ముఖ్యమంత్రివారు మూడునెలలపాటు బట్టలు లేకుండా సంచరిస్తారని మాత్రం చెప్పి, మహామంత్రి వారు ముఖ్యమంత్రివారికి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ముక్తసరిగా పేర్కొన్నారు.

దూరదర్శిని వారు, రేడియోవారు నోటికి తాళం వేసుకున్నంతమాత్రాన ఇంతటి అపూర్వమైన వార్త భారత ప్రజలకు తెలియకుండా పోతుందా? ఆలా ఆలా వారి నోట్లోనూ, వీరి నోట్లోనూ పడి మూల మూల గ్రామాలకు కూడా పాకిపోయింది. అస్మదీయుల సౌజన్యంతో యూ. ఎస్స్., పశ్చిమయూరప్పు దేశాలనుంచి TV సిబ్బంది రావడం, వార్తాహారులు గుమిగూడడం మొదలైంది. ఆ సమయంలోనే ప్రవాసాంధ్రులు ఏర్పాటు చేసుకున్న అంతర్గ్రహ భాషాసదస్సులను ముఖ్యమంత్రివారు దిగంబరంగా వచ్చి ఆవిష్కరిస్తారనే వార్త కూడా ప్రాకింది.

రెండు రోజులపాటు ముఖ్యమంత్రులవారు దిగంబరంగా వుండి సచివాలయానికి, ఏరిపోర్టులకు, ఇతర అధికార సభలకు, సందర్భాలకు రావడం జరిగాక, వారి దివ్యసుందర విగ్రహాన్ని అవలోకించిన ఇద్దరు ముగ్గురు బలహీనహృదయులు అక్కడికక్కడే గుండెలాగి మరణించడంతో, పార్టీ సభ్యులు కొందరు అన్నివేళలా ప్రభువులవారి చుట్టూ గోడ కట్టి నడవాల్సిందిగా ఆదేశం ఇవ్వబడింది. ముఖ్యమంత్రులవారు యీ యాగం ఆరంభించిన వారంరోజులలో మరికొందరు అంపనాయకులు కూడా దిగంబరంగా మసలదల్చుకున్నట్లు, వారిలో ఒకరిద్దరు స్త్రీలు కూడా ఉన్నట్లు ప్రజల చెవిన పడింది. దాంతో ప్రభువులవారు ఎక్కడికి వెళ్తే అక్కడకు తండోపతండాలుగా జనం రావడం, తొడతొక్కిడి కావడం మొదలైంది. కానీ, యీ సానుభూతిపరులను స్వామివారు పార్టీనుంచి తొలగిస్తామని బెదిరించడంలో వారు విరమించుకున్నారు.

ఈ కథాకాలంనాటికి ప్రభువుల యాగం మొదలై మూడునెలలు పూర్తవనుంది. అపరాహ్ణవేళ శిశుమేధం పూర్తికావలసి వుంది. శిశుబలి జరగాల్సింది ఆ సమయంలోనే. ఈ మూడునెలలుగా పత్రికలలో ఒకమూల ఈ శిశుబలి గూర్చి ఘోరమైన అక్షరయుద్ధం జరుగుతూనే వుంది. అనుకూలురు, వ్యతిరేకులు అనే రెండు తెగలుగా విడిపోయి పత్రికలవారు హోరాహోరీ పోరాడుకుంటున్నారు. శిశుబలి శిక్షాస్మృతికీ, రాజ్యాంగానికీ, నాగరిక ప్రపంచానికీ వ్యతిరేకమనీ, పూర్వం రాచరికాల కాలంలో అలాంటివి జరిగినట్లున్నా, ప్రస్తుత పరిస్థితులలో అవి కుదరవనీ అనేవాళ్ళు కొందరు కాగా, పూర్వవైభవాన్ని, సంస్కృతీ సంపదను పునఃసృష్టి చేయబూనుకున్న అంపదేశప్రజలు ఈ విధంగా కోడిగుడ్డుకు వెంట్రుకలను వెతికి పెట్టడం తగదనీ తక్కినవారు వాదిస్తున్నారు. కేంద్రంవారు ఏమన్నా చేయనున్నారా అని అందరూ తలబోస్తున్నారు. రాష్ట్రహక్కులకు భంగం జరక్కుండా ప్రవర్తించదలచుకున్న కేంద్రం శిశుబలి రాష్ట్రహక్కే కాదా అనే విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చినట్లు, ప్రకటన ఏదీ లేదింకా. ముఖ్యమంత్రి యాగ వివరాలను ప్రకటించడం జరగలేదనీ, శిశుబలిని గూర్చి ఎటువంటి ఘోషణా చేయలేదని, ఈ విషయంలో పత్రికలలో జరుగుతున్న చర్చ, ప్రజలమధ్య పెరుగుతున్న ఆసక్తి కేవలం నిరాధారాలు కావచ్చుననీ, నేరం జరుగుతేనే తప్ప కేంద్రం పట్టించుకోదనీ అనధికారంగా వార్తలు మాత్రం విడుదలౌతున్నాయి.

బలి సమయం దగ్గరపడుతోంది. వేకువ వేళ నుండి ప్రజావాహిని ఉప్పొంగుతోంది. పాశ్చాత్య TV కెమేరాలు గుడ్లప్పగించి చూస్తున్నాయి. భారతదేశం నాగరికత అతి ప్రాచీనమైనదని, అక్కడ ఇప్పటికీ రకరకాల చిత్రవిచిత్రాలు భుజాలురుద్దుకుంటూ తిరుగుతుంటాయనే, నవ్యాతినవ్యమైన ప్రవృత్తులనూ, అతి ప్రాచీనమైన రీతులనూ మేళవించి ఆ దేశం ఒక క్రొత్తదారి త్రొక్కుతున్నదనే, అక్కడ ఆకాశ స్వర్గాలు - పాతాళ నరకాలు, గుడిగోపురాలు-అను

## శిశుమేధం (12 వ పేజీ తరువాయి)

శక్తి కేంద్రాలు, మృష్టాన్న భోగాలు - నిత్యోపవాసాలు ఎదురు బదురుగా, అరమరిక లేకుండా బ్రతకగలవనే, TV ల వాళ్ళు తమ తమ దేశాల ప్రజలకు భారతాన్ని ఎవడికి తోచినట్లు వాడు పరిచయం చేస్తున్నాడు. 'నమ్మితే-నమ్మకపో' అనే ప్రోగ్రాం వాళ్ళు శిశుమేధాన్ని గూర్చి ఉపన్యసిస్తున్నారు. అశ్వమేధాన్ని గూర్చి ప్రవచిస్తున్నారు.

బయట ఈ సంరంభం ఇలా వుండగా, లోపల ముఖ్యమంత్రి వారి పార్టీలో శిశుబలిని ప్రజలు, కేంద్రం, నాగరికులమనుకునే నానా విధ మేధావులు సహించరేమోనని ఒక వర్గం వారు గుసగుసలాడ్డం మొదలెట్టారు. కార్తాంతికుల వారు శిశువంటే మనిషి శిశువేనని మొరాయిస్తున్నారు. మేక, గొర్రె, కోడి లాంటి ప్రముఖమైన బలిపశువులు పనికొస్తాయేమో చూడండి బాబూ అని అడుగబోయిన వాళ్ళని చీవాట్లేసి పంపేస్తున్నారు. తుదినిర్ణయం ఎలావున్నా బలిశిశువు నొకదాన్ని తయారుగా వుంచుకుంటే మంచిదని పార్టీ అగ్రనాయకులు కొందరు అన్వేషించి, అన్వేషించి అపురూపరేఖా సౌందర్యం అప్రతిమాన వంశ విశిష్టత గల్గిన ముఖ్యమంత్రివారి ముద్దుబిడ్డకు ఆ ఉదయమే కలిగిన మగశిశువు చక్కని బలికానుక అనే నిర్ణయానికి వచ్చారు. అదే సమయంలో మరో వర్గం అగ్రనాయకులు ఓ పల్లెలోని ఓ తోటి నాయాలు కోటిగాడికి అంతకు ముందురోజు కల్గిన ఆడశిశువు అగ్ర నైవేద్యానికి యోగ్యురాలని నిర్ణయించి, తోటినాయాల్ని పిలిపించి వాడికి పాతికవేల రూపాయలు చూడవచ్చిన ప్రజల వద్ద తమాషాలు చేసి చెల్లించేట్లు, వాడు మూడవ కంటి వాడికి తెలియకుండా శిశువును తెచ్చి అప్పగించేట్టు ఒప్పందం చేసుకున్నారు.

ఇరువర్గాల వారు నైవేద్యాలగూర్చిన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వారికి తెలియపరచగా వారు రెండవ వర్గం వారి ఆలోచన బాగుందన్నట్లు సూచించారేగాని ఇదమిత్థంగా నిర్ణయం తెలియపర్చలేదు.

ఇదిలా వుండగా, పుట్టిన శిశువే కావాలని లేదు కడుపున పడ్డ శిశువైనా పనికిరావచ్చుననే ఉద్దేశానికి జ్యోతిష్యుల వారిని ఒప్పించారు కొందరు తర్కజ్ఞులు. ఈ విషయం ముఖ్యమంత్రి వారికి తెలియపర్చగా వారు తలపంకించారు.

ముహూర్తం ఆసన్నమైంది. ప్రజలు, కేంద్రప్రభుత్వం, TV కెమ్మలు, పత్రికాకారులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

గౌరవనీయులైన అంపప్రభువులు విచ్చేయుచున్నారు, విచ్చేసినారు అని పార్టీ సభ్యులు హెచ్చరిక చేశారు. ఆ వెనుకనే ముఖ్యమంత్రులవారు తమ పార్టీ సభ్యులను చుట్టూ ఆచ్ఛాదనగా చుట్టబెట్టుకుని తమ నగ్నత్వాన్ని కప్పుకుని ముందుకు వచ్చారు.

TV ల వారు మైక్రోఫోనులను ముందుకు తోశారు. ముఖ్యమంత్రులవారు తమ గంభీరమైన గొంతెత్తి ఇలా ప్రసంగించారు.

"భారతదేశ మహామాత్య నాయకత్వానికై ఆశించిన మేము, మా ఆస్థాన జ్యోతిష్కుల మాటపై, శిశుమేధం అనే యజ్ఞాన్ని ప్రారంభించి, మూడునెలలుగా దిగంబరులమై సంచరిస్తున్నామని దేశం యావత్తూ వదంతులు వ్యాపించిన సంగతి మావరకూ వచ్చింది. ఈ నాడిక్కడ ఒక శిశువును బలి ఈయబోతున్నట్లు, అందుకై ఖండాంతర ప్రజ అంతా ఇక్కడకు వచ్చినట్లు కూడా మేము విన్నాం. మేం విధిప్రేరితులమై, ప్రజా సేవలో అనేక సత్కార్యాలు చేసి వున్నాం. మాయందు కిట్టనితనం చేత కొందరు దుష్టస్వభావులు ఇట్టి అసత్యములను కల్పించి, ప్రజలను మోసం చేస్తున్నారని తెలియచెయ్యడానికే మేం ఇప్పుడిక్కడికొచ్చాం. మీరే చెప్పండి, మేం ఇప్పుడు మీ ముందు దిగంబరులమై వున్నామా?"

"లేదు, లేదు" అన్నాయి పార్టీగొంతుకలు.

"ప్రజలు కోరి, విధి శాసించి, దేశమాత ముందుకు తోస్తే మేం ఎట్టి బాధ్యతలనైనా అంగీకరించడానికి సిద్ధంగా వున్నాం, ఉంటాం! కాగా, నేడిక్కడ మేం తలపెట్టిన కార్యం సంగతి ప్రస్తావిస్తాం. వినండి" అని తర్జని కదిలించి ఒక స్త్రీని పిలిచారు మంత్రులవారు. వారిని ప్రజలకు చూపించి,

"వీరు విదేశాలలో తర్ఫీదు పొందిన ప్రముఖ వైద్యులు. వీరి ద్వారా ఇప్పుడు ఇందరి సమక్షంలోనూ, మేం ఒక కుటుంబ నియంత్రణా ఉద్యమానికి ప్రారంభోత్సవం చేయిస్తున్నాం. శుభప్రదం కావాలనే ఉద్దేశంతో ఆస్థాన పురోహితులను పిలిచి, మంత్ర పఠనం మధ్య ఈ తంతు జరిపించబోతున్నాం. సర్వేజనా సుఖినోభవంతు" అని అంపదేశం ముఖ్యమంత్రులవారు అనగానే కరతాళ ధ్వనులు దిక్కులనదిలించాయి.

ఆ తరువాత ఓ వందమంది స్త్రీలు పసుపుచీరలు ధరించి, ఒకరి వెనుక ఒకరు వచ్చి, ముఖ్యమంత్రుల వద్ద ఆశీస్సులను పొంది, పురోహితులవారు మంత్రాలు పఠిస్తూండగా, హోమ ధూమం కమ్ముతుండగా, జేగంటలు మ్రోగుతుండగా, ఓ నాలుగు తడకల మధ్యకు వెళ్ళి, ఆ వైద్యురాలి చేత గర్భనివృత్తి చేయించుకోవడంలో ఆ రోజు సభ సంజవేళకు ముగిసింది.

[ఈ శిశుమేధవృత్తాంతం విన్నవారికీ, చదివిన వారికీ, చెప్పినవారికీ ఏడు తరాల పాటు బొందిలో కైవల్యం లభించగలదని రచయిత హామీ ఇస్తున్నారు .... సియస్సీ మురళి ]



# GUMMALURI SASTRY
AND
# YARLAGADDA PRASAD RAO

*Proudly announce the production of*

# Full Length Feature Telugu Film
(To be shot entirely in North America)

PRODUCED BY

## America Andhra Film Combines

In collaboration with B.A.V. Sandilya and Mrs. D. Sita Padmaraju from India.

**DIRECTOR: JANDHYALA ("Anandabhairavi" fame)**

**Music Director: S.P. Balasubramanyam**

**Photography: Gopala Reddy**

**STARRING:** Popular South Indian Heroine SUHASINI and a host of actors and actresses from United States.

— Hindi, Tamil, Kannada and Malayalam versions under consideration —

*INQUIRIES WELCOME FROM ACTORS, ACTRESSES, TECHNICIANS AND OTHER INTERESTED PARTIES.*

Call Prasad Rao (301) 253-2074 Sastry (301) 577-2491

# శ్రీ సద్గురు పాదుకా స్తుతి

వివరణ:- శ్రీమతి రాధికా శాస్త్రి
RANDOLPH, NJ

[శ్రీ జనార్ధనేంద్ర సరస్వతీ స్వామి తమ గురువులయిన శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారికి కానుకగా "శ్రీ జగద్గురు పాదుకాస్తుతి" అని 18 శ్లోకాలలో రచన చేశారు. వాటి అర్థ వివరణ నాకు ఒకరోజున ప్రత్యేకంగా చెప్పినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారు అనుమతి ఇస్తారనే సంకల్పంతో మన తెలుగు జ్యోతికి పంపిస్తున్నాను .... రాధిక ]

శ్రీశ్రీశ్రీ జనార్ధనేంద్ర సరస్వతీ స్వామి వారి విరచితం

"శ్రీ సద్గురు పాదుకా స్తుతి"

"నమస్త్వేషేస్తు తస్మై తవ మజ్జన తమో ముషే
శ్రీ చంద్రశేఖరేంద్ర శ్రీ సరస్వత్యభిధా జుషే."

శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ యను నామధేయమును పొందియున్న, నమస్కరించువారి యొక్క అజ్ఞానాంధకారమును అపహరించునట్టి ఒకానొక అనిర్వచనీయమైన జ్యోతిస్సునకు నమస్కారము.

"శ్రీ కామకోటీశ్వర మౌళిలానాం
చింతామణిం చంద్రకళావతంసం
మూర్తీభవచ్ఛాంతి ముపాస్త భేదం
ఆనంద సాంద్రం గురురాజ మీడే."

కామకోటి పీఠాధీశ్వరులైన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ గురుపాదులు బ్రహ్మభావములో ఈ శ్లోకమునందు పరబ్రహ్మరూపముగా స్తుతింపబడుచున్నారు.
శ్రీ కామకోటి పీఠాధీశ్వరులు తనను ఆశ్రయించు భక్తజనులకు చింతామణి వలె సమస్త శుభములను సమకూర్చు, చంద్రకళావతంసులై, పరమేశ్వర స్వరూపులైన, మూర్తీభవించియున్న, శాంతి - అనగా ముక్తి (ఫలం) వలెయున్న, భేద రహితులై, అద్వితీయమైన, ఆనందమయమైన, పరబ్రహ్మమే అయి యున్న గురుమూర్తి యగు శ్రీ కామకోటీశ్వర స్వామిని నేను స్తోత్రము చేయుచున్నాను.
ఇకముందు శ్లోకములు గురుమూర్తియగు శ్రీ కామకోటి పీఠాధీశ్వర, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారి పాదుకలకు నమస్కారము చేయుచున్నవి.

1. ధ్వజాబ్జ చక్రాది భిరంకితాభ్యాం
నమస్య ధార్తి క్షపణోద్యతాభ్యాం
నమస్సు భాభ్యాం శుభదాయినీభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం.

శివస్వరూపులైన స్వామి వారి పాదతలములందు గల మహైశ్వర్య చిహ్నములకు, ధ్వజము, పద్మము, చక్రము మొదలగు దివ్యమగు రేఖలతో అంకితమై యున్నవియు, నమస్కరించు భక్తుల యొక్క ఆపదలను నశింపజేయుటయందు దీక్షాబద్ధమై (ఉత్సాహం) ఉండు కళ్యాణ స్వరూపములును, భక్తజనులకు శుభములనిచ్చు శ్రీ సద్గురు పాదుకాద్వయమునకు నమస్కరిస్తున్నాను.

2. సదాత్మనిష్ఠా ప్రతిపాదికాభ్యాం
అనాత్మసక్తి ప్రతిఘాతినీభ్యాం
వివేక విజ్ఞాన విభూతిదాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం.

ఎల్లప్పుడును తమనాశ్రయించువారికి ఆత్మనిష్ఠను ప్రతిపాదించునవియు, అనాత్మ పదార్థమునందు ఆసక్తి తొలగింపజేయునవియు, వివేక, విజ్ఞాన, ఐశ్వర్యములను అనుగ్రహించునవియు అగు పాదుకాద్వయమునకు నమస్కారము గాక.

3. అసత్ప్రవృత్తిం త్యజ సత్సమాజం
ప్రజాగమజ్ఞం భజ తత్త్వవిత్త్వః
లభస్వ ముక్తిం త్వితి బోధికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం.

శాస్త్ర నిషిద్ధమగు అసత్ప్రవర్తనమును త్యజింపుము. విద్వాంసులగు సాధుజనుల సమాజమునకు వెళ్ళుము. వేదసారాభిజ్ఞులగు ఆచార్యుని సేవింపుము తదనుగ్రహమున తత్త్వవేత్తవు కమ్ము. దానివల్ల ముక్తిని పొందుము అని బోధించునట్టి పాదుకాద్వయమునకు నమస్కారముగు గాక. (సశేషం)

శ్లో॥ ఉత్తమే క్షణకోపస్స్యా న్మధ్యమే ఘటికాద్వయం ।
అధమే స్యాదహోరాత్రం పాపిష్టే మరణాంతకమ్ ॥
తా. కోపం ఉత్తమునియందు క్షణకాల ముండును. మధ్యమునియందు రెండుగడియ లుండును. అధమునియందు యహోరాత్రము లుండును, పాపిష్టునియందు చచ్చెడు పర్యంత ముండును.

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street
Suite 710
BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

# ఆరుపదుల ఆరుద్ర – శ్రీ ఆచార్య తిరుమల

తెలుగు సాహిత్య రంగంలో ఆరుపదుల వయసు నిండిన ఆరుద్రకు విశిష్టమైన స్థానం ఉంది.

ఆరుద్ర నిత్య పరిశోధకులు, నిరుపమాన కవితా సమారాధకులు.

"ఆరుద్ర' అనే మూడక్షరాలను పొందుపరిచినా ధాటి అతని పచ్చని ఆకారం ఆంధ్రభాష వచ్చిన అక్షరాస్యు లందరి కళ్లముందూ కనబడుతుంది.

అతని అభ్యుదయ గీతాలను చదివిన వాళ్లు, త్వమేవాహం, సినీవాలి-కావ్యాలు పఠించిన వాళ్లు, కూనలమ్మ పదాలను, ఇంటింటి పజ్యాలను మెచ్చుకొన్న వాళ్లు, సినిమా పాటలు పదేపదే పాడుకొనేవాళ్లు, సమగ్ర ఆంధ్ర సాహిత్య సంపుటాలను కొనియాడే వాళ్లు అందరూ అతని సాహిత్య రూపాన్ని గుర్తించగలరు.

ఆరుద్ర పద్యాల సితాపానం ఆంధ్రులకు సురాపానం "

పై మాటలన్నీ 'ఎమెస్కో' వారన్న మాటలు పరమ సత్యాలు.

ఆరుద్రని ఎరుగని వారెవరు ?

"కవిత కోసం నేను పుట్టాను
క్రాంతి కోసం కలం పట్టాను" అని తన జీవితాన్ని తెలుగు సాహిత్యానికిముడుపు కట్టిన అక్షర భక్తుడు ఆరుద్ర.

సినీనటుడు, కవి శ్రీ కొంగర జగ్గయ్య 'సినీవాలి లో "నవ్య కవిత్వానికి నయాగరా
ఆర్ద్రతకు మరోపేరు ఆరుద్ర". అని మెచ్చుకుంటే, ప్రఖ్యాత కవీశ్వరులు శ్రీ కాటూరు వెంకటేశ్వరరావు "ఆరుద్ర అపురూపమైన కవి ఆయన వ్రాతలు, వాటికి పెట్టే పేర్లు వింతగా వుంటవి." అని అబ్బుర పోయారు.

భావ కవితారథ సారథి శ్రీ దేవులపల్లి 1948 'భారతి'లో ఆరుద్రని గూర్చి రుచి మాట్లాడారు.

"శ్రీశ్రీతో ప్రారంభమైన ఉద్యమం అభ్యుదయ రచయితల ఉద్యమంగా దేశంలో 1945 నాటికి పెరిగింది ఈ ఉద్యమా వేశంలో బుర్రకథలు, పాటలూ వ్రాసే వారనేకులు వచ్చినా ఏ యిద్దరు ముగ్గురో తప్ప కవులు రాలేదు. వీరిలో 'ఆరుద్ర' ఒకడు. ఇతను పూర్తిగా కొత్త ఆవరణలో సిల బద్ధ వాడు. ఉత్తమమైన భావన వున్నది ఇతనికి. మంచి గేయ కావ్యాలు చాలా వ్రాస్తున్నాడు. కవిత్వ రహస్యం తెలిసిన వాడు కనుక కావ్య నిర్మాణానికి అవసరమైన శిల్పం వదులుకోలేని గడసరి." అని, 1967లో 'పైలాపచ్చీసు'లో రాస్తూ- "కవిత్వ విషయంలో నా అంచనా ఇప్పుడూ కరక్టే". అన్నారు.

దేవులపల్లి వారి అంచనాకి తిరుగులేదు. 'పైలాపచ్చీసు'లో ఆరుద్ర అభ్యుదయ కాంక్ష ప్రగాఢంగా కనిపిస్తుంది.

"లోకానికినాడు పురుడు పొయ్యాలి
ఆనంద బాలుడికి బొడ్డు కొయ్యాలి." అన్నది ఆయన కోరిక. "పుడమి తల్లికి పురిటి నొప్పులు స్ఫురింపించాయి"తో శ్రీశ్రీ ఆగిపోతే ఆరుద్ర బొడ్డుకోత వరకు వెళ్లారు. ఆ ఆవేశమే ఆరుద్రలో ఆగస్టు 15" కవితగా కూడా పొంగింది.

"ఆగదే ఆకలితో పోరాటం
ఆరదే వహించే ఆరాటం
అశాంతి కోటిన్నర వోట్లులు
ఎక్కడ చూసినా రివోల్టులు-
గరుత్మంతుల్లు తెచ్చిన అమృతం
దక్కింది అనుకోడం అనృతం
దర్భలు నాకేరు మన ఏలికలు
అందుకే ఈ నాలుకలు చీలికలు-
కరి మింగింది వెలగపండు
కాదు కాదంటే పోనిండు
మన స్వతంత్రం మేడిపండు
మన దర్భిదం రాచపుండు."

ఆరుద్ర మనసు మంచితో ముడిపడి వుంది. సమాజంలోని దుర్భర పరిస్థితులు మారాలన్నది, వెలుగు రావాలన్నది ఆయన ఆవేదనలోని ఆంతర్యం ఎవర్నీ దూషించే పనిలేదు. అందుకే-

"ప్రాతలోగల మంచినంతా
చేతులారా సేకరింతును
గతములోపల గరళముండిన
గళములోనే దాచుకొందును" అన్నారు.

ఆసద్భావమే లేకపోతే సమగ్రాంధ్ర సాహిత్య సంపుటాలెలా పుడతాయి? ఆ రచనతో ఆరుద్రకి సమస్తాంధ్ర జాతి ఋణపడి పోయింది. అంతటి మహత్తర, బృహత్తర, ప్రణాళికా బద్ధ పరిశోధన ఒక్కచేతి మీదుగా సాగటం ఎంతటి విశేషం!

స్వాతంత్ర్య సమరం సాగుతున్న రోజుల్లో రాజమండ్రిలో బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసం విని మహోద్రేకాన్ని పొంది చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు ఆశువుగా-

"భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"

అనే పద్యాన్ని చెప్పినట్టుగానే కుత్సితమతుల్ని చూసి ఆరుద్ర-

భరత ఖండంబు నేడొక వంటశాల
వండుచున్నాము తీయని పిండివంట
విందు దినుసులలోన ఓ వెర్రివాడ!
వేయవలదయ్య చాటుగా విషపు బొట్టు"

అన్నారు. విషపుబొట్టు వేసేవాడి వెర్రివేషం చూసిన ఆరుద్రకు కోపం రాలేదుగానీ యిందులో దేశం అభ్యుదయ పథంలో పయనిస్తుందన్న ధ్వనిని అనునయంగా చెప్పటం జరిగింది.

'సమకాలిక జీవన విభావరిలో అతి సన్నని వెలుగు రేక'- సినీవాలి 'సినీవాలి' కావ్యం ఆరుద్రకు మంచి పేరు తెచ్చిపెట్టింది.

ఆధునిక జీవన విధానానికి, నాగరికతా వ్యామోహానికి, కృత్రిమ నగర యాంత్రిక జీవితానికి పట్టిన అక్షర దర్పణం- 'సినీవాలి' కావ్యం.

"నేడు అమావాస్య"తో మొదలైన ఈ కావ్యం- ఆశా చంద్రకళగల ఇది సినీవాలీ అనడం ఒప్పు" అన్న వాక్యంతో ముగుస్తుంది.

జనన మరణాల చీకట్ల మధ్యగల బ్రతుకు వెలుగు రేక యొక్క హృదయ కథ యిది.

ఈ కావ్యంలో నగర వర్ణన వుంది. పుర వర్ణన చేయడం ప్రబంధ కాలానికి ముందునుంచి వున్నదే. ఆధునికంగా శ్రీ కుందుర్తి "నగరంలో వాన"ను గూర్చి చాలామందికి తెలుసు. ఐతే ఆరుద్ర పలుకు సొగసు వేరు.

"నగరం ప్రొద్దునే ఎదురొచ్చే
ప్రశస్తమైన విశ్వస్త
మూగివాడి భావన
పేడివాని మూడోపెళ్ళి-
ఆడదాని మీసాల్లా
అసందర్భంగా మొలిచిన పేటలు-

ఆ పెళసరి చూపుతోనే- "నగరం నిన్ను ఆహ్వానిస్తుంది నగరం నిన్ను ఉంచుకుంటుంది" అంట్లారు. ఆ విశ్వస్త ఉంచుకుంటుందట! ఆ ఉంపుడు బేరం అట్టే హాయికాదని చెప్పటానికే మళ్ళీ-

"ఆధునిక రంగేళీ యువతిలాగ నగరానికి మెదడు తక్కువ షోకులెక్కువ అని అంటారు అంతకంటె మాటుగా చూసి-

"అసమర్థుని పరిపాలనలాగ
అంధకారం ఆవరించింది నగరాన్ని"

అనికూడా అంటారు. నగరం విశ్వస్తగానో, మెదడు తక్కువ యువతిగానో కనిపించటానికి కారణం అంధకారం లాంటి అసమర్థుని పాలన అన్నది ధ్వని.

ఈలాంటి అంతర్యాలు పట్టుకోవాలంటే కావ్యాన్ని చాలా జాగ్రత్తగా చదవాలి. లక్షణం తెలియాలి. లక్ష్యం తెలియాలి.

ఈ కావ్యంలో పూర్వభాగంలో అరుద్ర శ్రీ శ్రీ, వరదలలో సాహిత్యచర్చ చేశారు. అది లక్షణం, ఉత్తరభాగం దాని లక్ష్యం. కవిత్వాన్ని గురించి లక్షణభాగంలో చాలా చెప్పారు.

"నవత్వం + మానవత్వం - కవిత్వం" అన్నారు.
"కల నిజపరచటం కాదు కవిత్వం
నిజాన్ని కలగనడమే దానితత్వం"- అన్నారు.

"కవిత్వం విధ్వంసక కారణ విచ్ఛేదన కవిత్వ నిత్య సౌందర్యారాధన" అన్నారు. ఇందులో సత్యం-శివం-సుందరం" ఉంది. ఇటువంటి నిర్వచనాలకెప్పుడూ సత్తువ వాడిపోదు. అంతటి చేవగల గుండె ఆరుద్రది.

ఆరుద్రని కవిగా నిలబెట్టింది "త్వమేవాఽహం" కావ్యం "నీవే నేను" అనటానికి సంస్కృతంలో 'త్వమేవాహం' అనాలి. అది కాళిదాసు శ్లోకంగా ప్రసిద్ధమైన ఒక శ్లోకంలోని చివరిమాట. అలనాటిమాట ఆరుద్ర అత్యాధునిక కావ్యానికి శీర్షిక అయ్యింది.

త్వమేవాహం కావ్యంలో తెలంగాణా విప్లవం కేంద్ర బిందువు. అంటే వర్గ సంఘర్షణ ప్రధాన సిద్ధాంతం. సిద్ధాంత. కాలం ప్రధానవస్తువు. గడియారం చిన్న ముల్లు, సంకేతాలతో కాలాన్ని, సమాజాన్ని వ్యాఖ్యానించడం జరిగింది. దీన్ని ఆంగ్లంలో "సింబాలిక్ పొయిట్రీ" అంటారు ఇంకా యిందులో నగర జీవితం, మధ్య తరగతి ప్రజల బ్రతుకుల కూడా ఉన్నాయి దీన్ని బట్టి సినీవాలి, త్వమేవాహం కావ్యాలమీద ప్రఖ్యాత ఆంగ్ల కవి ఇలియెట్ ప్రభావం వుందని చెప్పవచ్చు. అయితే తెల్గుగుల్లో త్వమేవాహమంతటి ప్రతీకాత్మక రచన లేదనే చెప్పాలి.

త్వమే వాహంలో సమాజానికి గడియారం సంకేతం అయ్యింది. గడియారంలో- 'గంటలు' పెట్టుబడిదారీ సమాజానికి 'నిమిషాలు' మధ్యతరగతి వ్యవస్థకి, 'సెకండ్లు' శ్రామిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. రచన కూడా గంటలు, నిమిషాలు, సెకండ్లలాగ ఒక పంక్తి, 60 పంక్తులు, 60 అక్షరాలతో సాగుతుంది. ఇదొక అపూర్వమైన శిల్పం.

ఈ శిల్ప సంపదని చూసే కాబోలు డా. సి. నారాయణ రెడ్డిగారు- "ఆద్యంతం చమత్కారాన్ని కొత్తదనాన్ని

OCTOBER 1985 'వంశీప్రియ' నుండి
ఆరుద్ర షష్టి పూర్తి ఉత్సవ సందర్భంగా.

## ఆరుపదుల ఆరుద్ర

నింపుకున్న ప్రయోగం" అనటమే కాకుండా తమ సిద్ధాంత గ్రంధంలో-

" పతీకలను పాడుటనేర్చుకుని, సోపజ్ఞతతో ఛందస్సుల చేత చాకిరీ చేయించుకుని, తెలుగు కవితలో అపూర్వ సంవిధానమునకు బాటలు తీసిన అతి నవ్యుడు ఆరుద్ర." అనికూడా ప్రకటించారు.

త్వమేవాహం మీద పలువురు ప్రముఖులు తమ తమ వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించారు త్వమేవాహాన్ని శ్రీశ్రీ "నిప్పులు చిందే నిరాశావాదం" అంటే, శేషేంద్రశర్మ - "దేన్ని సాహిత్యంలో కవిత్వ వర్షపు చుక్క పడని కరువు ప్రాంతంగా చెప్పాలి" అన్నారు. అలాగే కుందుర్తి - "టెక్నిక్ వచ్చి యితర కవితా లక్షణాలన్నిటినీ మింగేసిన పరిస్థితి ఇది నాకు నచ్చదు" అన్నారు.

ఆరుద్ర ఎంతో తీవిగా-" నా త్వమేవాహంలో నేను వాడిన పాత ఛందస్సులు నేను చెప్పేదాకా పరిశోధకులకే తెలియలేదు" అన్నారు.

నిజానికి యీ కావ్యంలో వేదనా శకలం తిధా స్తలు శిష్ట వ్యవహారికంగా నడిచాయి శరీర శాస్త్రం, వృక్షశాస్త్రం గణితశాస్త్రం, మనోవిశ్లేషణ, నౌకాశాస్త్రం - వంటి ఎన్నో శాస్త్రాలిందులో వున్నాయి

అందరికంటె ముందు మేల్కొనే జ్ఞాని ఆరుద్ర 'ఛెళిషించు, పెరిషించు' వంటి నవ్య ప్రయోగాలు చేసిన బుద్ధి కుశలుడు. దోపిడీని కూల్చే 'గన్' ఆరుద్ర 'పెన్'. పత్రికా సంపాదక వర్గంలో ఉన్నా పాటలు రాసినా ఆరుద్ర ముద్ర ఆరుద్రదే.

"నా పాటలు జీవితమనే నోటికి టూత్ బ్రష్‌లు" అన్నారాయన. హుషారైన పాటలు రాయటంలో ఆరుద్రదే అగ్రతాంబూలం. "కొండగాలి తిరిగింది" పేరుతో ఆయన సినిమా పాటలు అచ్చయ్యాయి.

"పడుచుదనం రైలు బండి పోతున్నాది
వయసువాళ్ళ కందులో చోటున్నాది" అన్న ఆరుద్ర, మరోగొప్పమాట "నే-నెక్కేరైలెప్పుడూఒకజీవితకాలంలేటు!"

ఆరుద్ర పదవుల కోసం. గౌరవ సత్కారాల కోసం తాపత్రయ పడినట్టులేదు. తపన చల్లారని నిరంతర సాహిత్య జ్వాల ఆయన. నిజాయితీగల సాహిత్యమూర్తి ఆయన ఒక సభలో ఆయన్ని గూర్చి మాట్లాడుతూనేను- "ఆరుద్రగారు మద్రాసులో ఉన్న ఆంధ్రా విశ్వవిద్యాలయం" అన్నాను. ఆయన గృహంలోని గ్రంధాలయాన్ని వాడుకుని, సుమారు ముప్ఫైమందివరకు పరిశోధనలు చేసుకొని డాక్టరేట్ పట్టాలు పొందారు అంతటి మార్గదర్శి ఆయన.

"తనానికో చంపకపులు
తమారవుతా రెప్పుడూ
వందలోనూ మందలోనూ
మిగల గలిగే దొక్కడూ"

అన్నారాయన. ఆ మందిలో మిగిల ఆ ఒక్కడూ ఆయనే. ఎవరి ఋణమైనా తీరుతుందెమో కాని ఆరుద్ర ఋణం మాత్రం ఆంధ్రజాతికి తీరేదికాదు. ఆ'రుద్ర' శక్తి అంతటిది మరి.

## 'అక్షరాగ్ని' అంకితోత్సవం

ప్రముఖ కవి ఆచార్య తిరుమల రచించిన 'అక్షరాగ్ని' కవితా సంపుటిని 'ప్రణవోదయి' సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన సభలో ముఖ్య అతిధిగా విచ్చేసిన సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు.

అక్షరాగ్నిలో శాస్త్రీయ దృష్టి,సామాజిక దృక్పధం- రెండింటిని శ్రీ ఆచార్య తిరుమల ప్రతిభావంతమైన రీతిలో మలిచారనీ, మంచి కవిత్వం రాయటమే ఆచార్య తిరుమల కమిట్‌మెంట్ అనీ నారాయణ రెడ్డి ప్రశంసించారు. ఛందోబద్ధ కవిత్వం రాసే కొద్దిమందిలో శ్రీ తిరుమల ప్రముఖుడనీ డా॥ రెడ్డి అన్నారు.

ఇంజనీరింగ్ విజ్ఞానాన్ని, కవితాత్మను మేళవించిన మహా మేధావి, చైతన్య భారతి ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు, ప్రిన్సిపాల్, కవి అయిన డా॥ ఉండేల మాలకొండా రెడ్డికి ఆచార్య తిరుమల తన అక్షరాగ్నిని నూతన వస్త్రాలతోబాటు అంకితం చేశారు. డా॥ మాలకొండారెడ్డి దంపతులు కృతిని స్వీకరించి కవిని నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

సభకు అధ్యక్షత వహించిన డా॥ దాశరధి ప్రాణ తేజస్సయిన అగ్ని విశిష్టతను, ఆ అగ్నిని అక్షరంతో మేళవింప జేసిన కవి ప్రతిభను ప్రకటిస్తూ కవికి కవిచేసే యీ అంకితం ఎంతో సముచితంగా ఉందన్నారు. కవితా సంపుటిలోని విశేషాల్ని ప్రముఖ కవి శ్రీ ఎల్లోరా, ప్రముఖ పత్రికా రచయిత శ్రీ పి. దామోదరస్వామి సభకు పరిచయం చేశారు. ఆచార్య తిరుమల కృతజ్ఞతలు తెల్పి అక్షరాగ్నిలోని రెండు కవితలు చదివి వినిపించారు.

తొలుత ప్రణవోదయ సంస్థ అధ్యక్షులు శ్రీ రావులపాటి కృష్ణారావు నివేదికను సమర్పించారు. శ్రీ వై. రామకృష్ణారావు స్వాగతం పలుకగా శ్రీ ఎస్. టి. వి. శేష వందన సమర్పణ చేశారు. (వంశీప్రియ నుండి)


# CORAL & JADE NOVELTY

80-35,159TH STREET, JAMAICA. N.Y 11432

**INTRODUCING 22KT GOLD JEWELRY**

BANGLES: GOLD-PEARLS-MEENA
EAR RING-PENDANT-RING SETS
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRA WITH DIFFERENT STYLE PENDANTS
WIDE VARIETY OF EAR RINGS & WEDDING SETS

COME AND COMPARE OUR PRICES

OM PENDANTS WITH LAXMI, GANESH, HANUMAN,SAI BABA ETC
BABY RINGS & CHAINS
GENT'S RINGS & CHAINS
EAR RINGS OF VARIOUS STYLES INCLUDING JHUMKAS.

GOLD FOR CASH ONLY

24 KT BANGLES & CHAINS

NO PRICES ON PHONE PLEASE.

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA,CRYSTALS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS.
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM.

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154
APPROX.3,5MLS FM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

# గళ్ళనుడికట్టు - 1

- బాబు ఎస్. బంగారు
BRONX, NY

ఆధారములు - అడ్డము

1. కృష్ణదేవరాయుని నానుడి.
8. ఒక ఋతువు.
9. పాండవ దహనం యీ ఇంటిలో జరిగింది.
10. వత్తువదలిన దిక్కు.
12. ఎర్రలైటు వస్తే ట్రాఫిక్ __ __ __.
16. ఘరానాగా రాను వదలి తిరగబడ్డాడు మురారి.
18. తమసోమా __ __ __ __ __.
20. __ __ కీ, ఒక్కసారి.
21. పూర్వజన్మలో సీత.
22. కొండలమధ్య __ __, తిరగబడింది.
23. తిరగబడిన ఒకరకం రాయి.
24. __ __ __ __ కనలేని, ఆభేరిలో భానుమతి పాడిన త్యాగరాజ కృతి.
26. __ __, కర్మ, క్రియ.
27. దీనిపైన శునకమును కూర్చుండబెట్టరాదు.
33. గుగ్గిళ్ళు, పశు గ్రాసము.
34. చట్టము.
35. పళ్ళు గుర్వాటు చెందుతే యివి వస్తాయి. అయితే అవి తిరగబడ్డాయి.
36. సంగీతం, శాస్త్రీయము కానిది.

ఆధారములు - నిలువు

1. కలగాపులగమైన ఇదికూడా రాయిదే, నానార్థం.
2. శివుడు తలలో ధరించాడు.
3. సరస్వతి, నామాంతరము
4. డుంబు, __ __, 'బాల' పత్రికలోని హీరోలు.
5. ఉత్తర అమెరికాలో వేనోళ్ళ చదివే పత్రిక.
6. దురద.
7. ఏకవచన గణితం.
11. పోపులో వేసే ఆకు
13. పొగడ్త.
14. రైలుమీద, బస్సుమీద, బండిమీద చేసేది.
15. చెప్పులోని రాయి, __ __ __ __ __ __ __ __, చెవిలో నిజోరీగ.. దీని పోరు యింతింత కాదు.
17. __ __ __ __ __ __ జీలకర్రా, తిరగబడిన నానుడి.
19. కర్నాటకలో తిరగబడిన ఊరు. డొనేషన్ కాలేజీలు జాస్తి.
24. ఉత్తర నృత్యమునభ్యసించిన భవనము.
25. దగా.
26. ఆ __ __ము, మిన్ను
27. కావ్యకర్తలు.
28. రెండేసి వస్తువుల జంట, జంటపిల్లలు.
29. షడ్రుచులలో ఒకటి.

(జవాబులు వచ్చే సంచికలో. )

గళ్ళనుడికట్టు - 1.



## పురో_గమి

ఇండియాలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వ బస్సుల మీద ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని నినాదాలు రాశారు. అందులో "జాతి ముందుకు పురోగమిస్తోంది" అనేది కూడా వొకటి. ఆ నినాదాన్ని చూచిన ఒక విదేశీయుడు "మీ దేశంలో దాన్ని జాతి అని పిలుస్తారన్నమాట. మేము బస్సు అంటాము" అన్నాడు అమాయకంగా.

*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS,SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*

# వంటూ - వార్పూ

## కమ్మని పిండి వంట - క్యారట్ హల్వా

(క్యారట్స్‌లో 'A' విటమిన్ సమృద్ధిగా వుంది కనుక బాగా తింటే వంటికీ, కంటికీ మంచిదనే ఉద్దేశ్యంలో... )

కావలసిన సామగ్రి:

2 lbs ఫ్రెష్ క్యారట్స్, 2 lbs పంచదార,
½ gal WHOLE MILK, 2 cups డ్రై మిల్క్ పొడి,
2 cups Cream cheese, 2 cups నెయ్యి
½ cup జీడిపప్పు, కొన్ని బాదంపప్పులు
4 walnuts, 2 spoons బియ్యప్పిండి.

చేయు విధానం:

ముందుగా క్యారట్స్‌ను శుభ్రముగా కడిగి, పీలర్‌తో పైపొట్టును తీసేసి, 'గ్రేట్' చేసి పెట్టుకోవాలి. జీడిపప్పు వగైరాలను చిన్న చిన్న బద్దలుగా కట్ చేసుకుని కొద్ది నేతిలో వేయించి ఉంచుకోవాలి. కరగించిన నెయ్యిని కూడ ప్రక్కన ఉంచుకోవాలి.

అడుగు మందముగా వున్న వెడల్పాటి గిన్నెను తీసుకుని, దానిలో పాలుపోసి, బాగా వేడి ఎక్కాక తురిమిన క్యారట్స్‌ను వేసి ఉడకపెట్టాలి. తరువాత మిల్క్ పొడిని వేసి వుండలు కట్టకుండా కలుపుతూ, పంచదార, క్రీమ్ చీజ్‌లను వేసి, నలుమూలలా అడుగంటకుండా (సెగ తక్కువ వుంటే మంచి) త్రిప్పుతూ కలుపుతూ వుండాలి. బాగా చిక్కపడి ముద్ద అయిన వెనుక కరగబెట్టిన నెయ్యి పోసి బాగా కలపాలి. చేతికి అంటుకోకుండా వచ్చేదాకా వుంచి, అప్పుడు వేయించిన పప్పులను వేసి, బియ్యప్పిండిని చల్లి ఒకమాటు బాగా అంతా కలిసేలాగు కలిపి పళ్ళెంలోకి తీసి పెట్టాలి. ఇది డిన్నర్స్‌లో DESSERT లాగా వాడుకుంటే బాగుంటుంది.

- శ్రీమతి అలివేలుమంగ శాస్త్రి
EAST BRUNSWICK, NEW JERSEY.

అబ్బే! అమెరికా వెళ్ళొచ్చింది ఆ కుర్రాడు.... భూమ్మీద నడవకుండా వెళ్తున్నాయన అని మామగారు...





# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
- Regular
- Business
- Money Market Account
INVESTMENT ACCOUNTS
- Money Market Certificates
- Certificate of Deposit

LOANS
Lines of Credit for
- Individuals
- Business
OTHER SERVICES
- Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
OUR SPECIALITY - BANKING BY MAIL



## N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

***Vivek Bendre***
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

DEEPAVALI OR DIWALI
The Festival of Lights

DAMA VENKAIAH

Some more stories

A kaleidoscope of colours, the rhythm of drums and dancers, the gay music of village women, the laughter of an happy people, all these mingle together at every Indian festival. And no country in the world has as many festive celebrations as India. To a rural people, what better way to relieve the monotony of their daily lives and the humdrum of an otherwise drab existence!

Most Hindu festivals follow the lunar calendar and that is why they fall on different dates on our calendar whereas Sankanti which follows solar calendar always falls on January 14.

Like all Indian celebrations, there are many stories and legends attached to it going back deep into dawn of our civilization. The stories of (1) Rama returning to Ayodhya with Sita and Lakshmana, (2) Narakasura's death and (3) Govardhana Puja were given in the November issue and some more are given below:

Diwali is also remembered as the day of the the visit of Bali, the demon king, to the earth. To quell his arrogance, Vishnu had taken the form of a dwarf, Vamana, and asked Bali for three feet of land. The king laughed in derision and permitted the dwarf to take land measured by the latter's small foot. Vishnu expanded in size and covered the earth with one foot and with the second foot covered the heavens. When there was no place left fort he third step, Bali, to show that he never went back on his word, offered his head. Vishnu sent him to the nether worlds but glorified Bali's adherence to his word by allowing him to visit the earth once a year. In Maharashtra and Karnataka it is believed that he comes to the earth during Diwali and in Kerala during the Onam festival.
In some parts of the country, Diwali is a time for ancestor worship, a time to remember and revere ancestors who are no more.

Diwali is also remembered by some as the day of cementing the close bond between brothers ans sisters. Yama, the god of Death, visited his sister Yamuna for dinner and granted the boon the brothers who visit their sisters on this day need have no fear of Yama. Brothers are entertained in their homes and sisters anoint the brother's forehead with saffron and rice or with a red mark. Sisters pray for their brothers' welfare and brothers give presents to their sisters. When a sister is in another town, presents may be sent to her by post, but she is never forgotten. Diwali is celebrated as New Year's day by the business community when Lakshmi, the Goddess of Prosperity, is worshipped. New clothes, ornaments and vessels are bought and silver coins given to daughters and dependants. Businessmen open new account books on this day.

Whereas commercial communities worship Lakshmi on Diwali day, in Bengal it is a day for Kali worship. In some parts of the country, Diwali is celebrated by all-night gambling as it is believed that your luck on this day decides your prosperity throughout the coming year. Today, fortunes often change hands after this night of gambling, a sign of the excessiveness which is a hall-mark of contemporary living.

The Jains celebrate Dev Diwali in memory of the 24th Tirthankara or saintly teacher, Mahavira, on the day he left his earthly existence. They illuminate homes and buildings to remind themselves of the great light which left the world. These celebrations are held 10 days after the Hindus celebrate Diwali.

Whatever the mode of celebration, the underlying idea behind Deepavali is the triumph of good over evil, of the light of knowledge over the darkness of ignorance and dirt, of the rememberance of the inner lights of spiritual strength, symbolised by the lighting of lamps, to guide humanity through the rest of the year.

...లో మంచి పనులకు పూనుకొను
...వంటివారు. తాము కాలి
...ంతిని ప్రసాదిస్తారు.

*

...ులం మాత్రమే
...రక్షకులం కూడా.

ప్రోగు చేసుకున్నదాన్నిబట్టి కాదు-
త్యాగం చేసినదాన్నిబట్టి వ్యక్తులు గొప్ప
వారవుతారు.

* * *

శాస్త్రం వాస్తవాలను తెలియపరుస్తుంది.
సాహిత్యం విలువలను వివరిస్తుంది.

వయసు మించడంవల్ల మనం ముసలి
వారం కాము. ఆదర్శాలను వదలినప్పుడు
మార్పును అంగీకరించినప్పుడు మాత్రమే
ముసలివారమవుతాం.

—రాధాకృష్ణన్

 DR. VENKAT N. KANUMALLA.

## CASTE SYSTEM IN HINDU RELIGION

(The existence of castes in Hindu religion is often misused and misinterpreted. Here Pt. Venkat Kanumalla tried to explain the origin and principles of the caste system as existed in ancient times. This article is intended, neither to commend nor to condemn any beliefs.)

Q: How many castes are there in Hinduism and what are they?
A: Four. Brahmana, Kshatriya, vaisya and Sudra.

Q: Are these castes bestowed, according to one's birth? Are they sanctioned in Vedas?
A: NO! CERTAINLY NOT BY BIRTH!! It is by one's qualities and actions, the community bestows the 'caste' to any person. In Bhagavadgita, the Supreme Lord mentions that there are four types or divisions amongst men according to their qualities and actions.

Q: What are the qualities of Brahmana, Kshatriya, Vaisya and Sudra?
A: BRAHMANA - Self-control, peacefulness, sense-control, meditation, cleanliness, honesty, tolerance, knowledge of Brahman (Supreme Lord), wisdom, religiousness, etc.
KSHATRIYA - Heroism, majesty, determination, resourcefulness, courage in a righteous battle, generosity, leadership etc.
VAISYA - Farming, business, truthfulness, honesty, looking after cows, cattle etc...
SUDRA - All sorts of labor work, serving others, strength, dutifulness etc.

Q: What are the higher qualities of the four castes?
A: All are just 'men' otherwise. Only he can be called a Brahmana - who has always positioned himself in the mode of goodness (Satvaguna); Only he can be called Kshatriya - who has positioned himself in the mode of passion (Rajoguna). The business people, Vaisyas, are in the mised mode of passion and ignorance (Rajoguna and Tamoguna), and the labor people, Sudras, are in the mode of ignorance.

Q: Is it prerogative on only Brahmanas to become pundits?
A: NO. Anyone who is duly qualified and who follows a disciplined way of life can become a pundit. Actually, a person is called pundit only when he can see with equal vision all t types of living cratures - one who can see a learned and humble brahmana, a cow, an elephant, a dog, an ant, - all equally. He is a pundit who can realise the Paramatma (the Supreme Lord) in the hearts of all living entities and treat them all equally.

Q: Well, Where does a person stand at the time of his birth?
A: EVERYONE IS A SUDRA BY BIRTH ("Kalan Sudra sambavah"). One can cultivate real knowledge of self and has to take a second birth (Dwija) to be really called a Brahmana or ANY OTHER ORDER OF THE SOCIETY. If a person does not acquire the real knowledge of the self (Brahmagnana), he is never a Brahmana, nor a Kshatriya nor a Vaisya, and Not even a Sudra! He is just another (wasted) human being.

Q: Was the caste system really rigid in the past?
A: NO! For many centuries this system of separation to different castes after birht was holding good. Never it was rigid - Viswamitra, a born Kshatriya became a Brahmana; Vasista though a Brahmana, married a Sudra woman; Santana, a Kshatriya by birth married a Sudra. There were never hard and fast rules of casting people from or by birth!!! It is only later, after the invasion of our land by Aryans, Muslims, Greeks etc. - plus natural and unnatural calamities - the castesystem is degenerated in to the present situation.

Q: Why then with all the past examples, we are still associate one by his birth?
A: Because we are not prepared to accept the truth and we want to have some false identities, prestige and superiority. It is unfortunate that the originally started 4-caste system based on the qualities of the person, has deteriorated into the present day labelling of caste by birth, not only into the four castes but into many many sub-castes.

Q: Alright, What caste do I belong?
A: Judge for yourself! Depending on your real qualities and your actions you belong to one of them or just another human being. You are the better judge to say whether you are a Brahmana, a Kshatriya, a Vaisya or a Sudra depending what you have inculcated - the qualities of goodness, passion, righteousness or ignorance!!!!!!!! All of us Sudras, unless we acquire the qualifications and become eithr Brahmana, Kshatriya or Vaisya.

# సరదాజ్యోతి

టెలిఫోన్ ఆపరేటర్‌తో ఒక వ్యక్తి: "నేను విజయవాడ కాలుపెట్టిగంట అయింది ఎంతసేపట్లో వస్తుంది?

ఆపరేటర్: "మీది నాలుగో కాలు: కొంచెం ఆగితే...."

వ్యక్తి: ... "నాలుగు కాళ్ళు అంటావేమిటి? నేనేమైనా పశువుననుకున్నావా?"

ఆపరేటర్: !!....??....!!

—కొనకంచి ఉమాదేవి. భీమవరం

❁

కోర్టులో విచారణ జరుగుతోంది.

"నువ్వు వాళ్ళిద్దరు భార్యాభర్తలని ఎలా అనుకున్నావు" అడిగాడు లాయరు.

"ఆవిడ చేతిలో అప్పడాలకర్ర. ఆయన నెత్తిమీద బొప్పులు" చెప్పాడు అమాయక రాష్.

❁

"నాకు భయమేసినప్పుడల్లా మా ఆయన్ని తలచుకొంటాను" అంది సూరమ్మ.

"అబ్బా. మీ ఆయన అంత ధైర్యవంతుడా?"

"అబ్బే. మా ఆయన పేరు ఆంజనేయులు అందుకని...."

❁

"నీ పేరు."

"ఎక్స్."

నీ తమ్ముడి పేరు.

"వై."

ఇంతకీ మీ నాన్నగారు ఏం పని చేస్తారు?"

"లెక్కల మాస్టారు!"

—ఎ. ఎస్. ఎన్. వి. వై. శాస్త్రి. కాకినాడ

❁

"ఆహా! రష్యాలో అన్నీ అద్భుతాలే! రెండుకాళ్ళులేని పద్దెనిమిదేళ్ళ యువకుడు మోకాళ్ళమీద రెండువేలమైళ్ళు ప్రాకుకుంటూ వెళ్ళాడుట." అన్నాడు పిచ్చయ్య.

"దానిదేముంది. నాకు కాళ్ళు లేకపోతే నేనూ నాలుగువేళమైళ్ళు ప్రాకుకుంటూ వెళ్ళేవాడిని అన్నాడు ప్రదీప్.

—యం. మదన్ మోహన్. చీరాల

ఓ పది మంది స్నేహితులు సినిమా చూసి రోడ్ మీద నడుస్తున్నారు. అందులో ఒకడు క్లాక్‌టవర్ దగ్గర ఆగి వాళ్ళతో ఇలా అన్నాడు: "ఫ్రెండ్స్ టైం ఇప్పుడెంత?" అని.

మరొకడు "ఆరున్నర." చెప్పాడు.

ఇంకొకడు "ఈ గడియారంలో ఇంకో ముల్లు కన్పించటంలేదు ఎలా వెతకాలి?" అన్నాడు.

ఆ పదిమంది వెతకటానికే నిశ్చయించుకుని క్లాక్‌టవర్ దగ్గరకెళ్ళి ఒకరిమీద ఒకరు ఎక్కసాగారు. క్లాక్‌టవర్‌ని చేరుకోవడానికి ఇంకొకమనిషి తక్కువయ్యాడు. పైనున్నవాడు "ఒరే! ఇంకో మనిషొస్తే ఆ ముల్లును వెతకవచ్చు!! అన్నాడు.

అందరికంటే క్రింద ఉన్నవాడు "ఆగు నేను వస్తున్నా" అని పక్కకి జరిగాడు.... అంతే!

—కె రఘుపతి. సికింద్రాబాద్

తెలుగు కళాసమితి సభ్యత్వం స్వీకరించండి.
తెలుగు సంస్కృతీ విస్తరణకు తోడ్పడండి.

# ఆకలి స్తుతి

— క్రొత్తవేదం

అ....రూప్యం అ....వర్ణం అ....గంధం
అ.... వాచ్యం అనవరతం ప్రవరావృతం
నిర్ద్వంద్వం నిర్బుద్ధ్యం నిర్వీర్యకరం
అని.. వృత్తం అధికాధిక జనపాత్రం.

అ....గీతం అ....తీతం. అ...భూతం
అ.... నంతం అతలాకుతలోద్భవ హేతుం
అ... గానం అ...మానం అ... నైనం
అ.... లీనం అమితామిత జన ప్రీత్యం.

అ.... చింత్యం అ....శోష్యం అ....దాహ్యం
అ... చైనం వ్యక్తావ్యక్త రుచిరోక్తం
అ ... నైస్స్యం అ... తాక్యం అ... వాక్యం
అ... శీలం నిష్ఠ్యా నిష్ఠ భ్రష్టకరం

అ... వధ్యం అ.... జేయం అ... వశ్యం
అ....దృశ్యం స్వారోచిషమను భాష్యాసాధ్యం
అ... లింగం అ....నాంగం అ... శృంగం
అ... భంగం మహా మహా అహా భంగం
అ... సుప్తం అ...లప్తం అ.... గుప్తం
అ... సిక్తం కుపిత శపిత మనస్తత్వం

విప్లవ ప్లవ కేళి నిమిత్తం
ఆఫ్రికయూలలో సేనాయత్తం
కాదాకో? అణ్వస్త్ర ఘాత వధితం
త్వరితం! త్వరితం! త్వరితం!
ఓం శాంతిః శాంతిః శాంతిః

(ఇది 'కొత్తవేదం' అనే క్రమంలో వ్రాయబడ్డ మూడవగీతం. భోజనారంభంలో చదువుకుంటే శ్లోకృతుగా పని చెయ్యొచ్చు

— స్తుతిస్రష్ఠ .. మురళి చందూర్
Mineola ... NY.


CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

# మాయా వినోదం
## మాజికులు

బి.వి. పట్టాభిరామ్

WE WILL BE PUBLISHING ONE MAGIC TRICK AT A TIME FROM THE BOOK OF MAGIC BY PROF. B.V. PATTABHIRAM. ENGLISH TRANSLATION WHENEVER POSSIBLE. IN THE MEANTIME PLEASE ASK YOUR PARENTS FOR TRANSLATION

## జరాసంధుడి అగ్గిపుల్ల

మహాభారతంలో జరాసంధుణ్ణి గురించి మీకందరికీ తెలుసు. ఇప్పుడు ఆ జరాసంధుడి జాతికి చెందిన ఒక మేజిక్‌ని ప్రదర్శించ బోతున్నాను అని మెజీషియన్ చెప్పి ప్రేక్షకులలో ఒకరి వద్దనుండి అగ్గిపెట్టెను అడిగి తీసుకుంటాడు. "ఇప్పటివరకూ ఇది సామాన్యమయిన అగ్గిపెట్టె మాత్రమే. కాని నా దగ్గరికి వచ్చింది కనుక దీనికి కొన్ని మహిమలు సంక్రమించాయి. ఈ పెట్టెలో వున్న అన్ని పుల్లలకూ జరాసంధుడి కన్నా ఎక్కువ వరాలు లభించాయి. వాటిని విరిచినా విరగవు. ఒకవేళ విరిగినా జరాసంధుడి శరీరం లాగ వెంటనే అతుక్కుపోతాయి. కావాలంటే మీరు ఇందులో ఒకపుల్లను సెలక్టుచేసి ఇవ్వండి"అని పెట్టెను వారికిస్తాడు. వారొక పుల్లను తీసి ఇస్తారు.

మెజీషియన్ అక్కడ టేబుల్‌మీదనున్న ఒక మామూలు జేబు రుమాలు తీసి అది అటూ ఇటూ అందరికీ చూపించి దానిలో ఎటువంటి మర్మమూ లేదనిచెప్పి ఆ తీసుకున్న అగ్గిపుల్లను అందులో ఉంచి రుమాలును నాలుగయిదు మడతలు పెట్టి రుమాలులో నున్న అగ్గిపుల్లను ప్రేక్షకులతో విరవమని చెప్తాడు. రుమాలు మడతలు తీయకుండానే ప్రేక్షకులు రుమాలుతో సహా పట్టుకుని విరుస్తారు. ఆ విధంగా అక్కడున్న వారిలో ఐదారుగురిచేత, ఆ పుల్ల రుమాలులో ఉండగానే దానిని ముక్కలు ముక్కలుగా చేయిస్తాడు. అగ్గిపుల్ల పూర్తిగా ముక్కలు ముక్కలుగా విరిగిందని ప్రేక్షకులు స్థిరపరచిన తరువాత, కొన్ని మంత్రాలు చదివినట్లు నటించి అందరి ఎదురుగా రుమాలు మడతలు మెల్లిగా ఒక్కొక్కటీ విప్పి రుమాలును టేబుల్‌మీద పరుస్తాడు. ఆశ్చర్యం! రుమాలు మధ్యలో అగ్గిపుల్ల క్షేమంగా, ఏమాత్రమూ విరగనట్లు ఉంటుంది. పుల్లను పరీక్షకూడా ఈయవచ్చు. ఇంతకుముందు అదే పుల్లను విరిచామన్న వాళ్ళకు ఇదంతా అయోమయంగా కనబడుతుంది.

ఈ ఐటమ్ చేసేముందు, మీరు రుమాలుకు ముందుగా చిన్న యేర్పాటు చేయాలి. దీనికి మామూలుగా అంచు ఉండే రుమాలు తీసుకోవాలి.



బజార్లో అమ్మే రుమాలుకు అంచు ఉంటుంది. ఇప్పుడు మీరొక అగ్గి పుల్లను తీసుకుని, ఈ అంచు లోపలికి దూర్చి ఉంచాలి. తరువాత రుమాలును మామూలుగా టేబుల్ మీద ఉంచాలి. ఇందులో పుల్ల వుంచారనే భావం ఎవరికీ రాదు. ఏమాత్రమూ అనుమానం కూడా కలుగదు. ఈ ప్రకారంగా అన్నీ సిద్ధం చేసుకుని, జరాసంధుడి కథ చెప్పి వాళ్ళవద్ద ఒక అగ్గిపుల్ల తీసుకుని రుమాలులో ఉంచాలి. తరువాత మడతలు పెట్టేటప్పుడు, ఇందాక మనం అంచులో దాచిన పుల్లభాగాన్ని మధ్యకు తెచ్చి ఈ అసలు పుల్లను మడతల మధ్యకు పోయేలా నెట్టి రుమాలును ఎడమచేత్తో పట్టుకొని, ఇప్పుడు పుల్లను విరవమని చెప్పాలి. వారు రుమాలుతో సహా పట్టుకొని విరుస్తారు. అయితే వారు విరిచినపుల్ల, మీరు ముందుగా రుమాలు అంచులో దాచిన డూప్లికేటు పుల్ల. అందరూ విరిచిన పిదప, మీరు మామూలుగా కొన్ని మేజిక్ మంత్రాలు చదివి రుమాలు జాగ్రత్తగా విప్పుతారు. అసలు పుల్ల మధ్యలోనే ఉంటుంది. అంచులోనున్న పుల్ల బదులు పొరపాటున కూడా అసలు పుల్లను విరవకుండా జాగ్రత్త పడాలి.

ఎవరైనా మళ్ళీ చెయ్యమని సవాలు చెయ్యవచ్చు. అటువంటప్పుడు వీలుపడేలాగా వేరే అంచులో మరో పుల్లను సిద్ధంగా ఉంచుకుని "వన్స్ మోర్"ని గౌరవించండి. ●

**PLEASE RENEW YOUR MEBERSHIP FOR 1986**

# నా చేతులు



నా చేతులు ఎవరెస్టుపై జెండా పాతాయి
నా చేతులు పుణ్యనదులు వందించిన
వంటలమీద నాట్య మాడాయి
నా చేతులు వేదాలను ఉద్ధరించాయి
నా చేతులు ముక్కోటి దేవతల పాదాలు తాకాయి
నా చేతులు దరిద్ర నారాయణులకు దారి చూ
పాయి
నా చేతులు శాంతి పావురాన్ని ఎగురవేశాయి
నా చేతులు చంద్రమండలం శిలలను స్పర్శించా
యి
అలాంటి ఈ చేతులతో
అణ్వస్త్రాన్ని తయారు చెయ్యను
విశ్వ నాశనానికి దారి వేయను?
అలాగని
అలును తీసుకుని నా చేతులను
నరకాలని ఎవరైనా అనుకుంటే
ఈ చేతులే అణుబాంబును ఆహ్వానించగలవు
ఈ ఊపిరిలో అగ్నితుఫానులను సృష్టించగలవు.

-వంశీ రామరాజు

(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుండి పునర్ముద్రితం శ్రీ వంశీ రాజు గారు వంశీ సంస్థ వ్యవస్థాపకులు, కార్యదర్శులు. మన తె.క.స. శ్రేయోభిలాషులు.


# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

DAMA VENKAIAH
Tax, Insurance & Pension Consultant

# TAX SAVINGS UNDER THE ALL-NEW SET UP FOR BUSINESS CARS

It is a whole new ball game for business cars. How you handle the new set up can make a big difference in your tax bill for 1985 and later years. Newly revised forms have new entries, computations and new questions. Newly effective record-keeping requirements start in 1986. There are big traps for the unwary and big savings for the astute.

1. Additional information required on the New forms

   a) Average daily roundtrip commuting distance
   b) Other personal mileage
   c) Do you or your spouse have another vechicle available for personal use?
   d) If you have employer provided vechicle, is personal use during off hours permitted?
   e) Do you have evidence to support your deduction?
   f) Do you have evidence to support the business use percentage claimed?
   g) Is the evidence written?

2. Main Test:More than 50% business miles

   If the business miles are over 50% of total miles you are entitled to 3 year ACRS write off and also upto $5000 section 179 expensing and to Investment Tax credit upto 6% within certain limits.

   If the 50% test is NOT satisfied the business portion can be written off in 5 years by straight line method and no I.T.C. and section 179 write off upto $5000.

   Those who are likely to fail the 50% test by a small percentage may be able to make it by some changes in their driving habits or by attending few more business meetings or by reducing some non business driving or still by converting some of their community miles into business miles.

3. Strategy for 2 car families

   You could possibly be failing the 50% test and loosing tax breaks by dividing the business travel between 2 cars. Example: If you drive 12000 business miles and 18000 personal miles approximately half in each car you are a looser because both cars fail 50% test. On the other hand if you use one car for most of your business driving you will make the test and get the best results.

4. New Dollar Caps

   For cars bought after 6/84 there are new limits on yearly depreciation and tax credits.

| Cars put in service<br>Deduction | Pre 6/84<br>No Limit | 6/84-4/85<br>Limit | Post 4/85<br>Limit |
|---|---|---|---|
| 1st Year | 25% | $4000 | $3200 |
| 2nd Year | 38% | 6000 | 4800 |
| 3rd Year | 37% | 6000 | 4800 |
| 4th and later | None | 6000 (till 100%) | 4800 (till 100%) |
| Tax Credit | 6% | 1000 | 675 |

The above limits are based on 100% business use. If your car is driven for both business and personal uses the limits are multiplied by the business proportion.

Housewife to a neighbor: "I have the most marvelous recipe for goulash — all I have to do is mention it to my husband and he says, 'Let's eat out.' "

Glowering Wife: "And what's the reason for you coming in at 5:00 in the morning?"
Ole Slush: "Breakfast."

The nation's newest hero will be the politician who can determine comparable worth without making someone mad.

# పండుగొచ్చింది!

"ఒసేయ్ కాంతం నా కళ్ళజోడు యిలా పట్రా ఏవో ఉత్తరాలొచ్చేయి" వాలు కుర్చీలో కూర్చున్న వరంధామయ్యగారు భార్యని కేకేశారు.

చేస్తున్న పని ఆపి భర్త కళ్ళజోడుతో క్షణంలో అక్కడ హాజరైంది. కళ్ళజోడు వరంధామయ్యగారి కందించి తానూ ఒక వారగా నుంచుంది కాంతమ్మ ఆతృతగా ఉత్తరాలెవరెవరు వ్రాశారో తెలుసుకుందామని.

"మన పెద్దలుడు రాశాడే .... పండుగొస్తోంది కదా.... ఎలాగూ భద్రాచలం వెళ్దామనుకుంటున్నారట. అదేదో నాలుగు రోజులు సెలవులు కలిసొచ్చాయిట ... అందరం కలిసి ఉన్నట్లుంటుందిట.. పండుగకి వస్తారుట.... అదీ సంగతి.

"రెండవది.యిది మన రెండవ అమ్మాయి వ్రాసింది. మన అల్లుడుగారు పండుక్కి యిక్కడికి రావాలని పట్టుబడుతున్నారుట. తనకేమో యిష్టంలేదుట. "మనవంతు రెండు పండుగలు అయిపోయాయి కదండీ. ఉంగరం, బట్టలు, సైకిలు తెచ్చుకోవలసిన వన్నీ తెచ్చుకున్నాం. ఇంక మా చెల్లి పెళ్ళి కూడా అయిపోయింది కాబట్టి-మనం పాతబడిపోయినట్లే హాయిగా మనింట్లో మనం జరుపుకుందామ"ని వచ్చజెప్పిందిట. కాని లాభం లేకపోయిందిట "నేనేం మీ నాన్నని అడుక్కున్నాననంటావా! ఏదో శక్తి ఉంది.పిలిచేరుకాబట్టే వెళ్ళేం-తెచ్చుకున్నాం ఇక్కడుంటే యిప్పుడు మా చెల్లిని. బావగారిని మొదటి పండక్కి పిలిచి ఏదో పెట్టాలి. అసలే ఈనెల ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. నేను చూడాయగా మొన్ననే మా చెల్లికి ఉత్తరం రాసి పడేసాను మా మామగారు రమ్మంటున్నారు వెళ్తామని.యింక నా మాటకి తిరుగులేదు' అన్నారుట అల్లుడు .. ఉత్తరం ప్రక్కన పెట్టి భార్య వైపు చూసి అర్థవంతంగా నవ్వేరు. 'ఇంక నేడో రేపో ఆఖరి అమ్మాయీ ఉత్తరం రాస్తుంది. రాసినా రాయకపోయినా వాళ్ళకిది రెండవ పండుగ కాబట్టి పిలవక తప్పదనుకో.... అబ్బాయి, కోడలు యెలాగూ సెలవులకి వస్తారు. కాబట్టి కాంతం, యింక పండగంతా నీదే! పండుక్కి మన యిల్లు ముగ్గురు కూతుళ్ళు, ముగ్గురు అల్లుళ్ళు, కొడుకు, కోడలు, మనుమలతో కళకళలాడిపోతుంది" అన్నారు చిద్విలాసంగా నవ్వుతూ.

"ఆఁ ఆపైన అప్పులవాళ్ళతో కిటకిటలాడుతుంది." అంది కాంతమ్మ చేతులు త్రిప్పుతూ అక్కడే చతికిలబడి.

ఇద్దరూ ఆలోచనలో పడ్డారు.. ఇంతమందీ వస్తే బట్టలు పెట్టి సాగనంపే స్తోమతు లేదు...ఈ గడ్డు సమస్య గట్టెక్కేదెలా?

'కాంతం!' ఏదో ఆలోచన తట్టి పిలిచారు వరంధామయ్యగారు. "పండుగ ఇంకా పదిరోజులుంది కదా?" అన్నారు సాలోచనగా.

"ఇవాల్టికి సరిగ్గా పది రోజులుందండీ." అంది కాంతమ్మ ఆతృతగా ముందుకి వంగుతూ.

"ఒకలా చేద్దామా?"

"చెప్పండి..."

"మనమిద్దరం తీర్థయాత్రలకి బయల్దేరుతున్నట్లుగా అందరికీ ఉత్తరాలు రాసి పడేస్తాను... ఎలాగుంది అయిడియా?"

ఒక్కక్షణం ఆలోచించి కాంతమ్మ....

"అమోఘంగా ఉంది. ఈ రోజే రాసి పడేయండి" అంది.

"ఊఁ ఊఁ తొందర వద్దు.... ఇంత ముందుగా రాస్తే చాలా ప్రమాదముంది.... ఏమిటో తెలుసా? మన రెండవ అల్లుడున్నాడు చూశావూ? అసాధ్యుడు....తనూ బయల్దేరతానంటాడు. అందుకని రెండు రోజులు పోయాక ఈ ఉత్తరాలేవీ మనకి అందనట్లుగా మామూలుగా రాసి పడేస్తాను" ఒక నిర్ణయానికి వచ్చి ఇద్దరూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు

* * *

"ఏమండీ రేపే పండుగ.... యేం చెయ్యమంటారు పిండివంటలు?"

"సింపుల్‌గా వుంటుంది. పెసుగు గారెలు. సేమ్యా పాయసం చేసెయ్యి దెబ్బతో మన పాలికపారి యెవ్వరూ రాలేదు చూసేవా కాంతం అయిడియా అంటే అలాగుండాలి. తన తెలివికి తనే మురిసిపోతున్నారు వరంధామయ్యగారు.

వీధిలో రిక్షాలు ఆగాయి. అదురుతున్న గుండెలతో ముందుకివంగిన వరంధామయ్యగారు కొయ్యబారిపోయారు .... ముగ్గురు అల్లుళ్ళు, కూతుళ్ళు.

"ఏమిటి మామగారూ అలా చూస్తూ వుండిపోయారు.క్లుప్తంగా రెండు ముక్కల్లో చెప్పేస్తాను. వినండి భోజనాలు అయిం తర్వాత తీరిగ్గా మాట్లాడుకుందాం. టిక్కెట్లు రిజర్వేషన్‌కి స్టేషనుకి వెళ్ళినప్పుడు మీ పెద్దల్లుడుగారు కూడా కలిసేరు. ఇద్దరం ఒకే రోజుకి రిజర్వ్ చేయించేసుకున్నాం.రెండు రోజుల క్రిందట ఇక్కడికి వస్తూ యేదో ఆఫీసు పనిమీద పద్మ (వరంధామయ్యగారి ఆఖరి కూతురు) వాళ్ళ ఆయన మా ఇంటదిగేరు. అందరం కలిసే బయల్దేరిపోయాం. మొత్తంమీద చిన్న పిక్నిక్‌లా జరిగిందనుకోండి జర్నీ...." రెండవ అల్లుడు చెప్తూ వుంటే " మరి మేము యాత్రలో వెళ్తున్నట్లు రాసిన ఉత్తరాల సంగతేమిట"ని అడగలేక, మానలేక అవస్థపడిపోతూ క్వశ్చన్ మార్క్ ముఖంతో కృంగిపోతున్న వరంధామయ్యగారు "పోస్ట్" అన్న కేకకి వీధిలోకి నడిచారు.

'బేరింగ్ సార్!రిటర్న్ అయివచ్చాయి!' ఒక్కొక్కదానికి యిరవయ్యేసి పైసలు చెల్లించి మూడు కవర్లు అందుకుంటున్న వరంధామయ్య తన తెలివికి తనే తిట్టుకుంటూ లోపలికి నడిచారు.... ఇంట్లో ఆరెన్నెల్లక్రితం కొన్న కవర్లేవో ఉంటే చూసుకోకుండా రాసి పడేశాడు! పోస్టల్ వాళ్ళ ధర్మమా అని తనకే బేరింగుతో భద్రంగా తిరిగివచ్చాయి.

'అన్నట్లు మర్చిపోయాను!మామగారూ.. రెండురోజుల క్రితం వచ్చింది మాకి ఉత్తరం. మీరు రాసేది క్షేమ సమాచారమే అది ఇక్కడికి వస్తే యెలాగూ తెలుస్తుంది కదా.ఆ మాత్రం దానికి ఇరవై పైసలు దండగని నేనే 'రెఫ్యూజ్' చేసి రిటర్న్ చేశాను" అల్లుడి మాటలు వినపడటంలేదు వరంధామయ్యగారికి.

చిలక కొయ్యకి తగిలించిన కండువా భుజంమీద వేసుకుని వీధిలోకి నడిచారు (అప్పుకోసం!).

చిన్న కూతురికి ఉత్తరం అందలేదు.... అందిన యిద్దరూ తిరగ్గొట్టారు!

అలికేసిన పొయ్యి మళ్ళీ రాజెయ్యడానికి కాంతమ్మ వంటింట్లోకి నడిచింది నీరసంగా.

—పి. లక్ష్మి

"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 /379 eve.
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

V R D SYSTEMS
CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# తెరవెనుక

తెన్నేటి సుధ



**చాలా రోజులకు** వచ్చిన విద్యను రజని ఆనందంగా ఆహ్వానించింది. సంవత్సరం కిందట రజనికి పెళ్ళైంది. కానీ, విద్యకు ఆ పెళ్ళి సమయానికి ఏదో ఇంటర్వ్యూ వచ్చి వెళ్ళలేకపోయింది. గ్రీటింగ్స్ మాత్రం పంపించింది.

విద్య కింకా పెళ్ళి కాలేదు.

అదే ఊరైనా ఇప్పటికి తీరిం దామెకు రజనిని చూడటానికి.

"ఏమ్మా, గుర్తున్నామాఅసలు?" నిష్ఠురాలు సాగినాయి ఇద్దరి మధ్య.

"నేను అనాల్సిన మాట నువ్వన్నావు. శ్రీవారి సన్నిధిలో, కలల సౌఖ్యంలో ఉన్న నీకు నా రాక పానకంలో పుడక అవుతుందేమోఅని" అంటూ నవ్వే *సింది విద్య.

"భలేదానివే-ఎన్నాళ్ళు కొత్త? అప్పుడే మాపెళ్ళి, మొన్న శ్రావణానికి సంవత్సరం దాటింది. నీకు తీరిక లేదని చెప్పక ఈ డొంక తిరుగుడు దేనికి?" అంది ఎదురు దెబ్బ తీస్తూ రజని.

"అఁను వ్వట్లాగే అంటావు. నీకు మాటలు బాగా వచ్చని నాకు తెలుసులే. ఇంట్లో ఎవరెవరుంటారు? నీ దినచర్య ఏమిటి?" అంది విద్య ఇల్లంతా పరిశీలనగా చూస్తూ.

"మా అత్తగారు, మామగారు, మరిది, మే మిద్దరం...దినచర్య అంటావా? ఇంటిపని, వంటపని-అంతే! కాలక్షేపం-ప్రైవేటుగా ఎమ్.ఏ. చదవమని అతి మంచి బాలుడైన మాశ్రీవారు ప్రోత్సహిస్తున్నారు. మా అత్తగారు చాలా మంచిది. మామగారు దేవుడు. మరిది ఉత్తముడు."

"అమ్మయ్య! అయిపోయిందా స్తోత్రం?"

"ఉన్న మాటే చెప్పానే! అతిశయోక్తులు లేవు. జీవితం హాయిగా సాగిపోతోంది."

"అయితే, పెళ్ళి అనే లాటరీలో విజయం సాధించా వన్న మాట! కంగ్రాచ్యులేషన్స్! అవునూ, అన్నట్లు నిన్ను చూడగానే నేను అడగాలనుకున్న ముఖ్యమైన ప్రశ్న ఒకటుందే" అంది విద్య.

"అడగవే- ఏమిటది?" అంది రజని.

"అదే- నీ పెళ్ళి కొత్త పద్ధతిలో జరిగింది కదా! అందుకన్నా నేను వచ్చి చూడాలని చాలా ప్రయత్నం చేశాను..." అంది విద్య.

"కొత్త పద్ధ తేముందే? సాధురాజ్ సన్నిధిలో. అదే ఆయన చేశారు. అంతేగా" అంది రజని.

"అవునే. మంగళసూత్రాలు ఆయనే సృష్టించి ఇస్తారట కదా! ఆ మ్యాజిక్ చూడాలని చాలా ఆశపడ్డాను..." అంది విద్య.

"అబ్బ! ఏం కంచుకంఠమే, తల్లీ! కాస్త నెమ్మదిగా మాట్లాడకూడదూ మా అత్తగారూ వాళ్ళూ అసలే పరమభక్తులు-వాళ్ళు వింటే బాగుండదు..." అంది కంగారుగా చూస్తూ రజని.

"ఎందుకే? నేనేమన్నా తప్పుగా మాట్లాడానా?, ఎందు కంత భయపడతావు?" అంది విద్య.

"మాఅత్తగారు 'సాధురాజ్'ని దైవంలా పూజిస్తుంది. మ్యాజిక్ అన్నావంటే ఆవిడ నీ మీద యుద్ధం ప్రకటిస్తుంది." రజని హెచ్చరికగా అంది.

"సర్లే- గట్టిగా మాట్లాడను గానీ, నీ మంగళసూత్రాలు గాల్లోంచి తెప్పించి ఇచ్చారట్టకదా 'సాధురాజ్' గారు. ఏవీ చూద్దాం" అంది రజని మెళ్ళోని మంగళసూత్రాలు బయటకు తీస్తూ. "సాధురాజ్ గారిచ్చిన మంగళసూత్రాలు చాలా బాగున్నాయి..." అంది విద్య కళ్ళుగరేస్తూ, ఆ బంగారాన్ని పరిశీలనగా చూస్తూ.

రజని మాట్లాడలేదు. అంత హఠాత్తుగా రజని మొహం ఎందుకు మారిపోయిందో అర్థం కాలేదు విద్యకు.

"ఒక్క నిమిషం ఉండు. నీ కో రహస్యం చెప్తాను" అంటూ లోపల గదిలోకి వెళ్ళింది రజని.

"ఇదిగో చూడు" అంటూ లోపలనుంచి తెచ్చిన వస్తువును గుప్పిడి తెరిచి చూపించింది.

అవి రెండు మంగళసూత్రం బిళ్ళలు. అయితే, గిల్టువి. వాటికి బంగారు కోటింగ్ వేస్తే ఆ కోటింగ్ పోయి నల్లబడి వెల వెల పోతున్నాయి.

"ఏమిటే ఇవి? ఎందుకు తెచ్చావు?" ఆశ్చర్యంగా చూస్తూ అంది విద్య.

"ఇవేనే సాధురాజ్ గారు పెళ్ళిలో నాకు ప్రసాదించినవి" అంది రజని.

మరింత విభ్రాంతికి లోనైంది విద్య. "ఏమిటీ ఇంద్రజాలం?" అంది తేరుకుంటూ.

"అవును మరి. మూ ణ్ణాళ్ళు తిరగక ముందే ఈ దశకు వచ్చింది. మాఅత్తగారూ వాళ్ళకి సాధురాజ్ గారంటే నమ్మకమూ, భక్తీ. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయడం నా కిష్టంలేక నేను బంగారంతో-ఇవిగో అలాంటివే-ఈ మంగళసూత్రాలు చేయించుకొని జాగ్రత్తగా ఇవి తీ *సి పెట్టెలో దాచి పెట్టేశాను."

"అంటే, ఈ పని మీ అత్తగారికి తెలియకుండా చేశావన్న మాట" అంది ఆలోచనగా.

"అవును. అదీగాక ఇంకో సంగతి కూడా జరిగిందే..."

"ఏమిటది?" అంది కుతూహలంగా విద్య. ఆమె కిదంతా అపనమ్మకంగానూ, విస్మయంగానూ ఉంది.

"ఓ రోజు మా అత్తగారూ, మామగారూ రహస్యంగా మాట్లాడుకోవడం అనుకోకుండా విన్నాను. అదేమిటంటే, మా వీధిలో ఉండే సుశీల అనే అమ్మాయి పెళ్ళికూడా ఆమధ్య సాధురాజ్‌గారి ఆధ్వర్యంలో జరిగింది. ఆమెకుకూడా నాకులాగే ఆయన మంగళసూత్రాలు ప్రసాదించాడు. అయితే, అవికూడా ఇట్లాగే నల్లబడి పోయినాయట. ఆ అమ్మాయి అవి వాళ్ళ అత్తగారికి చూపించింది. సాధురాజ్ గారు మహిమాన్వితులు- ఇవి ఇట్లా అవడానికి కారణం సుశీలలో ఏదో లోపం ఉండటమే అని తీర్మానించి శాశ్వతంగా పుట్టింటికి పంపించేశారట. ఈ వార్తకి నేను అదిరిపోయాను. విశ్వాసం ఉండచ్చు కానీ, మూ ఢత్వం ఉండకూడదు. అలాంటి వాళ్ళని మనం ఒప్పించలేంకూడా. నాదీ ఆ పరి *స్థితే గనక ఆ నమ్మకాన్ని అట్లా ఉండనిస్తే మనకేం నష్టం లేదు కదా అని ఎవరికీ తెలియకుండా నాకుగా నే నీ పని చేశాను. స్నేహితురాలివని నీకు మాత్రం చెప్తున్నాను" అంది వివరంగా చెప్తూ రజని.

అంతే. ఇక విద్య ఏం మాట్లాడలేదు. ఆలోచిస్తూనే ఉంది.

"విద్యా! ఏమిటే అట్లా అయిపోయినావ్?" అంది.

"అఁహఁ-ఏం లేదు" అంది నిర్లిప్తంగా విద్య.

ఆమె మనసులో ఏముందో తెలుసు గనక. రజని మరి రెట్టించక లోపలికి వెళ్ళింది కాఫీ తీసుకు రావడానికి. ★

(ఆంధ్రప్రభ నుండి కృతజ్ఞతలతో) శ్రీమతి తెన్నేటి సుధ, శ్రీవంశీ రామరాజు గారి సౌజన్యంతో.

ANSWERS TO BRAIN TEASERS - 4 of NOVEMBER '85 ........ "SUBBARAO"

1. Only one coin. Take the box with the label one dime and one quarter and pick up a coin and see what it is. You know, that this box has to contain two of the same coins. Then attach that correct label to this box, from another box. Then change the label from the third box to this newly delabelled box (Because you know all boxes are mislabelled) and the remaining label to the remaining box.
2. Take one coin from stack one, two from stack two and so on till 10, and weigh them. The number of grams by which it is less, will identify the stack with the counterfeit $.
3. Four. Weigh 27 against another 27, having 26 aside. If 27s are equal, 26 has the defective coin. If not, the lighter 27 has it. 27 can be broken into 9 and 9 to be weighed against each other, having 9 aside. Then each 9 can be broken into 3, 3 and 3. Then each 3 into 1,1, and 1. If it is in 26, it can be broken into 9 and 9 having 8 aside and so on.
4. 9.
5. You have to ask a question for which you know the answer; such as "Is it raining? or even "Are you a dinosaur?" You would know if they are lying or not.
6. x=4, y=9, z=5. 459 + 495 = 954.

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

BRAIN TEASERS - 5 (Answers in January '86 issue) "SUBBARAO"

!. What word is spelled wrong in every dictionary?
2. Arrange the 1,2,3,4,5,6,7,8,9,0 so that they add up exactly to 100.
3. Can you correct the following equation in Roman numerals by moving only one line.

VI + II = V

4. Postal stamps in a country are currently available in the following denominations: 1 to 16¢, 18¢, 20¢, 21¢, 24¢, 25¢, 30¢, 40¢ and 50¢ plus $1 and higher. What are the fewest stamps that will enable you to put the exact postage on letter requiring anything from 1¢ to $1.01?
5. Here are four marks. 1 1 1 1. Put down five more marks and make 10.
6. Now , put nine pigs into four pig pens so that an add number of pigs are in each pen.
7. There is this party going on one evening, of people consisting of only truth sayers and liars. Truth sayers always tell the truth and liars always lie. This man said to a group of people he is sharing the drinks with that " THE YOUNG GIRL IN BLUE DRESS HAS CONFIDED IN HIM AND REVEALED HER IDENTITY AS A LIAR." Is he telling the truth??

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

Answers to this month's Telugu Jyothi's Questions : FROM P. 9.

1. In 1853, Von Gerhardt synthasized acetylsalicylic acid (aspirin) from salicylic acid, which was called spirasaure (it was obtained from plants of spiraea family), while working for Bayer Chemical Works in Elberfeld, Germany. It was on the shelf for years before its medicinal uses were discovered. The credit goes to Felix Hoffman who took it out from the shelf and gave it to his father for relief of his rheumatic pains, as an experiment after the old man developed intolerance to the regular salicylic acid.
2. Apart from decorative plants, almost all trees (eg : mango) produce their young leaves in different color - to protect them from sun's ultra violet rays on the tender leaves, to save them from predators which eat green leaves, and of course to attract.
3. At present there are some 76 million more births than deaths, each year, according to the United Nations statistics.If the trend continues, by 2000 there will be 100 million more births than deaths. A billion people would have been added in the last 13 years and the next billion will be added in 12 years ! Can you imagine the problems then ?
4. Removing shoes before entering a holy place is a custom in many religions; but Japaneese people are the only ones who remove their shoes before entering a room. This custom is seen in some parts of India too.
5. If you have said it was Halley, you are wrong ! He showed that the same comet appeared in the skies periodically, that comets are like planets in orbiting around the Sun and are subject to the same gravitional laws. The observation of these comets are well recorded in Chinese chronicles, dating back to 240 B.C. Halley was the first to predict that the particular comet would come 'back to earth' (rather, will be seen from people on earth) in 76 years. Late this year and early next year, this is supposed to be seen.
6. As the comets approach the Sun, its icy nucleus vaporises and forms a long tail. Eventually, it will either vaporise all of its near surface ices and become an asteriod or fragment into many pieces, some of which may enter earth's atmosphere and produce meteor showers. The tail is made of vapor.
7. Beans are not only fattening (due to their high calorie content) but also highly gas producing, probably because of their high cellulose content (hard to digest) and so fermented by intestinal bacteria; or because of NOT chewing well (eating in a hurry) and thus not exposing the cellulose to the salivary enzymes well. Soya beans get top honors for gas production, while black eyed peas get no. 10 rank on the noise scale. Pink beans,black beans, baby lima beans belong to the single digits of the scale, while large lima beans, chick peas belong to the more 'quiet' group. Lentils (eg dhal) belong to middle in this scale !
8. Benjiman Franklin. He invented many other things also. Do you know any ?
9. Saturn! Saturn is considered to be one of the most beautiful objects in the entire sky, with its rings of gas and 10 satelites. It is sixth planet in order of distance from Sun, and its gravitational force is more than 3 times that of the Earth !.
10. The reticulate python is the largest of all living snakes, growing more than 30 feet by maturity. Unlike Aranbras and Anacondas, which produce living young, pythons lay eggs. Female python coils around the eggs until they are hatched. Pythons are seen mostly in East Indies.
11. In 1968, all 50 states of USA passed the Uniform Anatomical Gift Act which allows people to donate their organs after death by signing a donor card.
12. Napoleon Bonaparte, a French General, later Emperor of France is known as "The Little Corporal" because of his short stature (he was 5 feet tall and he was a Corporal first). His driving passion was the military expansion of France, but he made the French empire smaller than when he took over, soon after the Revolution. He was supposed to have said the most famous mirror image sentence : "Able was I, ere I saw Elba"!
13. Believe it or not, California (USA) is the leading producer of pistachios, but Iran, the second largest producer has been selling at a cut-throat price (far below USA production cost) to USA importers - only to get the dollars for buying military equipement to fight Iraq.

## Telugu Jyothi's 20 Questions : Answers Continued

14. Lahar is an avalanch of mud - devastatingly fast and huge avalanche of mud People can survive sometimes in avalanches of snows, but-in Lahar- forget it, there is no scope for survival. It is like a quick sand. Lahars are known to race down mountains at speeds of 60 mph ! Everything in its track is just buried alive ! Recently there was one in Bogota, Columbia.
15. A total of about 30,000 people died when the volcano on the island of Krakatoa, Indonesia erupted on Aug 26th, 1883, and then on Aug 27th at 10am there was a huge explosion (heard some 3000 miles away even) followed by lahar - and then there were some villages just wiped out !
16. I am sure you would have guessed this right. It is the Postal department. Life Insurance Corp of India was one of the middle ranking in corruption ! Postal Dept was also corrupt, but was 'declared' as the best of the bad lot
17. Although many Indian authorities say that tea was first'discovered' in India, according to chineese legends, tea was first used as early as 2500 B.C.! Funnily, the common name for tea, both in Indian and in Chineese (Cantoneese) is "CHA"!
18. Although both China and India produce and consume large quantities of tea, the British drink more tea on the average. They drink/consume approximately 4.5 Kg of tea per person per year.
19. An abyss is a deep cut into the core of the earth's surface, something like a cleavage, naturally formed, not due to any water currents, etc. The deepest one is in France in Alps Mountain range, called 'Jean Barnard' of about 20,000 feet, and the second deepest one is in USSR with some 18,000 feet deep in Caucasus mountains.
20. The bird was brought from Spain to Mexico; the Jewish merchants who got the bird mistook it for peacock, which is called 'tukki' in Hebrew. Over a period of time, it finally became a 'Turkey' bird.

---

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH (page 22 of Nov 85 issue)

Q : There is one 4 letter word in English, which is composed solely of 3 pronouns (Like I, he,etc). What is that word and what are the pronouns ?
A : The word is "Usher"; the pronouns are us, she, and her.

---

PROBLEM of the month (DECEMBER 85)

A Pythagorean triple is a trio of integers such that the sum of the squares of the first two numbers, is equal to the square of the third.(For eg : $3^2 + 4^2 = 5^2$).

Q : Can you find a Pythagorean triple in which each number is less than 100, all the three numbers begin with the SAME digit ?

Answer in next month's issue !

---

తెలుగు కళా సమితి, ఆంధ్ర జ్యోతి వారపత్రిక ద్వారా ఉగాది సందర్భముగా నిర్వహిస్తున్న చిన్నకథల పోటీకి ఈ క్రింది వారు సహాయం చేస్తున్నారు. అందరూ తలా 5,10 ఇచ్చినఎడల CARTOONS పోటీ కూడా ఏర్పాటు చేయగలమనుకుంటున్నాము. మీ Donations, TFAS పేరుమీద పంపించండి — తెలుగు కళా సమితి.

Telugu Kala Samithi Short Story Competition - Ugadi 1986

As the Telugu Jyothi going to press the following persons have generously contributed to the Telugu Short Story Competition to be conducted by Andhra Jyothi Weekly - Vijayawada on behalf of TFAS (Telugu Kala Samithi). A total of 393 dollars have so far been realised. Your Contributions are welcome. Please make checks payable to TFAS. THANK YOU.

1. Dr & Mrs. Sannuti, 2. Dr. & Mrs. Sailam, 3. Mr. & Mrs. Ravi Rao, 4. Dr. & Mrs. Akkapeddi, 5. Mr. & Mrs. Dama, 6. Dr. & Dr. (Mrs.) S.K. Rao, 7. Mr. & Mrs. Sattiraju, 8. Mr. & Dr.(Mrs.) Dayanidhi, 9. Dr. & Mrs. Bandaru, 10. Mr. & Mrs. C.S. Sastry, 11. Mr. & Mrs. Manikonda, 12. Dr. & Dr. (Mrs.) K.V. Rao, 13. Mr. & Mrs. Kondisetti, 14. Dr. & Mrs. Jonnada, 15. Dr. & Mrs. Manduru, 16. Mr. & Mrs. Paramjyoti, 17. Dr. & Dr.(Mrs.) K. Râmakrishna, 18. Dr.& Dr.(Mrs.) Andavolu Rao, 19. Mr. & Mrs. Umasankar, 20 Mr. & Dr. (Mrs.) Chanduri, 21. Dr. & Mrs. Raghunathan.

# ఉత్తరాలు

"అందరికీ వందనాలతో వీడ్కోలు ...."

తెలుగు జ్యోతి ప్రారంభించి యిప్పటికి రెండు సంవత్సరములు కావచ్చుచున్నది. దినదినాభివృద్ధి గాంచుచూ దేశం నలుమూలలా జ్యోతి వలె తెలుగువారందరికీ అందివ్వబడుచున్నది. తెలుగుదేశం వదలి వచ్చినను పెద్దలందరు ఎంతో బాధ్యతతో, ఓర్పుతో తెలుగు పత్రికను ప్రతినెలా ప్రచురించుచున్నారు. చిన్ని బాల, బాలికలను, యువతరం వారినీ ఎంతో ప్రోత్సహించి వారిలో నివురుగప్పిన నిప్పువలెనున్న శక్తిని ఉత్సాహముతో బయల్పరచుటకు వారివారి తలిదండ్రులు, కొన్ని బాధ్యతలను నిర్వహించు పెద్దలూ, తెలుగు కళా సమితి ద్వారా ఎన్నో కార్యక్రమములను నిర్వహించుచున్నారు. తెలుగు భాషయందూ, తెలుగుదేశము నందూ గౌరవము కలుగునట్లు తీర్చిదిద్దుచున్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఎన్నో కార్యక్రమములను చేబట్టుచున్నారు. భారతీయుల నెందరినో ఆహ్వానించి సన్మానించుచున్నారు. అప్పుడప్పుడూ ఈ కార్యక్రమముల యందు తెలుగువారంతా కలుసుకుని చాలా సరదాగా, ఆనందముగా గడుపుటయే గాంచినాను. ఇటులనే యికముందు ముందు చాలా కార్యక్రమములు ఐక్యతతో నెరవేర్పగలరని ఆశించుచున్నాను.

తెలుగు జ్యోతి కార్యవర్గ సభ్యులకు, ప్రచురణకర్తలకు, చదువరులకు, యువతరం వారికీ, బాల, బాలికలకు ఆయురారోగ్యములు, ఆనందానుగ్రహములు భగవంతుడు సదా కలిగించవలెనని వేడుదాను. ప్రతినెలా నేను శ్రీకృష్ణ లీలలు - భగవత్సంబంధమైన రచనలను నాశక్తి కొలది వ్రాసి పంపగా వాటిని ఎంతో శ్రద్ధతో ప్రచురించుచున్నారు. ఈ మంచి అవకాశమును కలిగించినందులకు నాకు చాలా ఆనందముగానున్నది. మీయందరి యొద్ద సెలవు తీసుకుని పుట్టి పెరిగిన భారతదేశమునకు డిసెంబరు 19 వ తేదీన వెళ్ళుచున్నాను. మీయందరికీ ఉత్సాహము, కుతూహలము యున్నచో ఇంకనూ వ్రాసి పంపగలను. ఇక సెలవా మరి.

— శ్రీమతి చల్లూరి అన్నపూర్ణమ్మ
BRIDGEWATER, NJ.

(శ్రీమతి అన్నపూర్ణమ్మగారు గత 14 మాసములుగా మన జ్యోతికి రచనలు పంపుతూ వున్నారు. వారి శ్రద్ధ, ఉత్సాహము మనకు మార్గదర్శకములు. వారు ఇంకనూ మనకు రచనలను పంపవలసిందిగా కోరుతూ, వారికి సుఖ శాంతులు కలగాలని ఆశిస్తూ, స్థలాభావం వల్ల వారి రచనను యీనెల ప్రచురించలేకపోయినందుకు క్షమ కోరుతూ ..... కె. దాంబర సాయినాథ సత్య

జాగ్రత్త! మీ అమ్మాయి ఉన్ని కోటు తోడేళ్ళను ఆకర్షించ వచ్చు.

సమ్-ఉచితం

ఒక తెలుగు కవిని "తమకు ఏ రకం పానీయాలంటే యిష్టం?" అని ఎవరో అడిగారట. ఉచితమైన అన్నీ సముచితమే" అన్నారు వారు.


**Now We Do on the Premises**
Professional quality transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**
From PAL (for India/Pakistan) to NTSC (for U.S.) or NTSC to PAL

• NO FLICKERING • NO COLOR DROP
• COPY AS GOOD AS THE ORIGINAL
Transfer done within 24 hours
at Very Competitive Rates

Also
Now Available
Video Movies
in
PAL System




Ask for Belani
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
(718) 639-2881 • (718) 779-5144 (Near Deluxe Cinema)
SHIPPING CHARGES REIMBURSED



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ____________________

Address ____________________

City, State, Zip ____________________

Phone ____________________

My travel agent is ____________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

**एअर-इंडिया AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

## అమెరికా యిల్లాలి ముచ్చట్లు ......6

కిరణ్మయి... HASBROUCK HTS. N.J.

అన్నట్టు రెండు నెలల క్రితం మన పెళ్ళిళ్ళ వరహాలు, ఇక్కడి పిల్లల యిబ్బందులనూ గూర్చి కొంచెం అన్నాను కదూ. ఈ మధ్య ఇంకో విషయం తెలిసింది. కట్నాలూ అవీ లేవనీ, ఒకవేళ యిస్తే గవర్నమెంటు వారు కటకటాల్లో పెడుతారనీ అన్ని పేపర్లలోను ఒకటే వార్తలు. కానీ, నిజానికొస్తే అవన్నీ పిచ్చి రాతలే. మాకో తెలిసిన అబ్బాయి యిక్కడ కాలేజీలో చదువుతున్నాడు. MOST ELIGIBLE BACHELOR. నడవడిక కూడా మంచిదే. వాళ్ళ నాన్నగారికే కాకుండా తనకు కూడా డైరెక్టుగా ఉత్తరాలు వచ్చేస్తున్నాయి. వక రకాల సంబంధాలూనూ. డబ్బున్నవారు, లేనివారు, కళాకారులు, కళాస్రష్టలు, అందమైన వారు, కానివారు, తెల్లటి తెలుపువారు, నల్లటి నలుపువారు, ఫోటోలు, ఫోను కాల్సు కోకొల్లలు. అబ్బాయి! అమెరికాలో వున్నావు. డాలరుకు 12 రూపాయలు చొప్పున సంపాదిస్తున్నావు. కట్నకానుకల మీద ఆశ లేదు కదూ. అయినా మేమిచ్చేది ఏపాటిది. నువ్వు ఒక్క నెలలో సంపాదించగలవు గదా. అయినా ఆ దేశ విదేశాలలో యింకా యీ పట్టం ప్రత్యేకత అని ముందుగానే బంధమేస్తూ ఉత్తరాలు. మరి, మన అబ్బాయిగారికి Guilty conscious. ముందే దక్షిణ, అందులోనూ గర్భిణీ అన్నట్టు మనవాడికి ముందే National spirit హెచ్చు. పైపెచ్చు యీ Social Reformers. అయితే చిక్కే యిబ్బంది. తనకేమో యిండియాలో ఇంకా చెల్లెండ్రున్నారు. మరి తను పుచ్చుకోకపోతే, ఇండియాలో ఈ సంఘసంస్కర్తలు మరి తన చెల్లెలికి కట్నం తీసుకోకుండా వుంటారా? అబ్బే! అది నేల మీద వ్యవహారం. అదీగాక: మాకేమిటి: ఎంచక్కా మా అబ్బాయి అమెరికాలో వున్నాడు. చెల్లెలికంతమాత్రం తన సంతోషానికని యివ్వలేడా అని మరో బాణం. మరో Guilt. పాపం! ఏం చెయ్యాలో తోచటం లేదతనికి. మనవారున్నారు చూశారూ! సంఘసంస్కర్తలు అని బయలుదేరుతారు!! వారం వరకూ అవకాశవాదులే. ఎటు గాలి వీస్తే, ఎటు లాభసాటి వీలైతే అటే మొగ్గుతారు. నాకూ వుంటూ వుంటుంది. ఈ కట్న పిశాచులు లేకపోతే బాగుకదా అని. కానీ అందరూ అలా అనుకోవాలిగదా. ఒక్కరివల్ల లాభం లేదు. అయ్యో! అనుకుంటున్నవాళ్ళకే అన్నివోట్ల నష్టం. నేనైతే సలహా యిద్దునతనికి. అబ్బాయ్! అవతలి వాళ్ళు ఇవ్వగలుగుతే పుచ్చుకో. వద్దనమాక. కాని వారికి లేకపోతే, అన్నగమక నచ్చినట్టువుంటే కార్యరంగంలోనికి దూకు. ఈ అవకాశవాదులతో మాత్రం Discussions, Arguments లోనికి దిగకు. మరి మాకూ ఉన్నారుగా పిల్లలు. అయినా నాకెందుకు భయం. డిగ్రీ, ఏ డబ్బూ లేకపోయినా ఉందిగా Super qualification... GREEN CARD ... అంతేమరి.. నేనూ అవకాశవాదినే... అందులోనా?

— కిరణ్మయి.

(THIS DOES NOT PERTAIN TO ANY INDIVIDUAL)

## మార్పు

తనకు పిల్లనిచ్చేవాళ్ళు ఆ రోజు తనను చూడడానికి వస్తారని శివన్నారాయణకు ముందుగానే తెలుసు. అందుకనే ఎందుకైనా మంచిదని ముందుగానే వాళ్ళనాన్న వరంధామయ్యతో కట్నం దగ్గర పేచీపెట్టవద్దనీ, వాళ్ళు ఎంత ఇస్తామంటే అంతే చాలని చెప్పమనీ బతిమాలాడు. కారణం తండ్రి డబ్బుమనిషని తెలుసు గనుక.

"నువ్వు నోరుమూసుకూర్చోరా...." గదిమాడు వరంధామయ్య

'నా మాటకు ఎప్పుడు విలువిచ్చాడులే' అనుకొని బాధను దిగమ్రింగి ఆలోచనలో పడిపోయాడు శివన్నారాయణ.

సాయంత్రం నాలుగ్గంటలకు ముగ్గురు పెద్దమనుష్యులు అచ్చ తెలుగువారిలా అంటే పంచలు. లాల్చీలు ధరించి జరీ అంచు ఉత్తరీయాలతో ఇంటి ముందు దిగారు. వరంధామయ్య వంగి. వంగి నమస్కరించాడు ముగ్గురికీ.

"భీమాస్ బందరు మిఠాయి" షాపునుంచి ఖరీదైన ఫలహారాలు తెప్పించి ఆతిథ్యం పూర్తి చేశాడు వరంధామయ్య. ఎన్నడూ పైసా ఖర్చుపెట్టని సాక్షాత్తూ తన తండ్రి తన పెళ్ళిచూపుల కోసం ఇంత ఖర్చు చేస్తుంటే శివన్నారాయణకు నమ్మశక్యం కాలేదు.

"ఈ రోజుల్లో పెళ్ళిలో ముఖ్యం పిల్లకు పిల్లాడు. పిల్లాడికి పిల్లా నచ్చాలండీ. అంతే గాని వెధవ డబ్బుదేముందీ!" వరంధామయ్య అంటుంటే వెనుక గదిలోనుంచి వింటున్న శివన్నారాయణకు మూర్ఛ వచ్చినంత పని యింది. నాన్నేనా ఈ మాటలంటున్నది అని అనుమానమొచ్చి ఒకసారి కిటికీలో నుంచి తొంగి చూశాడు కూడా.

"అవుననుకోండి. కానీ మనం కట్నం విషయాలు ముందే మాట్లాడుకోవటం మంచిదని నా ఉద్దేశ్యం." వచ్చినవాళ్ళల్లో ఒకరు.

"కట్నం మాట్లాడుకోవటం మంచిదే ననుకోండి. ముందు పిల్లా, పిల్లాడు ఒకర్నొకరు ఇష్టపడితే ఆ తర్వాత కట్నం ఏదో తృణమో ఫలమో...." అంటున్నాడు వరంధామయ్య.

తండ్రిలో ఇంత మార్పు కట్నం విషయంలో వచ్చినందుకు ఎంతో సంతోషంగా వుంది శివన్నారాయణకి.

అంతలో వాళ్ళమ్మ వెనుకనుంచి వచ్చి ఒక మొట్టికాయ వేసి "చెల్లాయికి పెళ్ళి సమ్మంధం మాట్లాడుతుంటే మొద్దులా ఇక్కడ కూర్చున్నావేమిరా" అనేసి చరచరా లోనికెళ్ళింది.

అప్పటికిగాని పాపం శివన్నారాయణకు తండ్రి మాటల్లోని అంతర్యం అంతుబట్టలేదు మరి!

—పుప్పాల సత్యనారాయణ


Century 21

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR® MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment property
o Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

Each Office is Independently Owned and Operated